జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శుక్రవారం 10 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 277 | పేజీలు : 12 | వెల : 4/-

PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

సామాన్య ప్రజల ఆస్తులకు భద్రతే లక్ష్యం

- అందుకే కొత్త పాసు పుస్తకాలు ఇస్తున్నాం
- జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామన్న సీఎం
- అవినీతి లేకుండా పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని, ఎవరూ ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీ తీసుకువచ్చామన్న సీఎం

అమరావతి

భూమి అనేది కేవలం ఆస్తి మాత్రమే కాదని అది జీవనాధారం, భద్రత, గౌరవమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సామాన్య ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే లక్ష్యంతోనే పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నట్లు బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని సూరేపల్లిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ఇక్కడకు వచ్చినట్లు చంద్రబాబు తెలిపారు. మీ సంతోషంతో నా జన్మ ధన్యమైంది: పట్టాదారు పాస్‌పుస్తకం తమ చేతికందినప్పుడు ప్రజల్లో కలిగిన సంతోషం చూసి జన్మ ధన్యమైందని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం ఎంత విధ్వంసం అవ్వాలో అంత అయిందని, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకండా పోయిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయన్న సీఎం వాటిని ఇప్పుడు కూటని ప్రభుత్వం దారిలో పెడుతూ - మిగతా3లో

నారీశక్తిని బలోపేతం చేద్దాం

- మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీ
- ఏప్రిల్ 16 నుంచి చారిత్రక పార్లమెంటు సెషన్
- లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు
- బ్లాగ్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు
- ప్రభుత్వ, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా సహకరించాలి

దేశాన్ని నడిపించే వారే నిజమైన హీరోలు

- వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలి
- ఏయూ శతాబ్ది ఉత్సవ మెగాఫెస్ట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన పవన్
- వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలని పిలుపు
- విద్యార్థులను ఎదుర్కోవడం కష్టమన్న పవన్

అమరావతి

వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఏయూ శతాబ్ది ఉత్సవ మెగాఫెస్ట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజకీయంగా సరిగ్గా లేకపోతే తననైనా పక్కనపెట్టాలని సూచించారు. వైజ్ఞానికంగా, మేధోపరంగా దేశాన్ని అభివృద్ధిపథంలో - మిగతా3లో

సీట్లు పెంచకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

- కేంద్రానికి స్టాలిన్ డిమాండ్
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కోసం 2011 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తర భారత రాష్ట్రాల సీట్లు దాదాపు రెట్టింపు అవుతాయని ఆందోళన

నౌకల్లోనే ఉండండి, బయటికి రావద్దు..

- హర్మూజ్‌లోని భారత నావికులకు కేంద్రం అడ్వయిజరీ
- భద్రతాకారణాల దృష్ట్యా ఇరాన్ దాని పరిసర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులు సున్నితమైన ప్రదేశాలకు దూరంగా ఉండాలి
- అవసరమైతే తప్ప బయటకు రావద్దు

జగన్ మోహన్‌రెడ్డి మావిగన్ జోకర్

- 3 రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి ప్యాలెస్‌లు కట్టారు
- వారసులం అని చెప్పుకునే జగన్, వైఎస్సార్ పేరు వాడుకున్నారు
- వైఎస్సార్ ఆశయాలకు జగన్ వారసులు కాలేదు
- 'ఎక్స్' వేదికగా మండిపడ్డ షర్మిలా

అమరావతి

జగన్ మావిగన్ జోకర్ అయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు, సోదరి వైఎస్ షర్మిలా రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మూడు రాజధానుల పేరుతో రుషికొండను మింగేసిన జగన్, సొంతానికి ప్యాలెస్?లు కట్టుకున్నారని ఆరోపించారు. అధికారం దూరమవగానే మావిగన్ పేరిట కొత్త వాదన వినిపిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ వారసులం అని చెప్పుకునే జగన్ ఆయన పేరును వాడుకున్నారు తప్పిస్తే, ఆయన ఆశయాలకు వారసులు కాలేదని దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీలో నిజంగా వైఎస్సార్ ఐడియాలజీ ఉంటే - మిగతా3లో

బెంగాల్‌లో మళ్లీ అదే రిపీట్ అవుద్ది

- గత ఎన్నికల్లో జరిగిన ఆ అద్భుతం ఈ సారి భవానీపూర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పునరావృతం అవుతుంది
- "రాష్ట్రంలోని ప్రతికూల పరిస్థితులను ఓడించాలని బెంగాల్ ప్రజలు నిర్ణయించారు అని నేను చూశాను
- ఈ ఉత్సాహం, ఉత్తేజంలోనే బీజేపీ విజయం కనిపిస్తోంది.
- మమతా బెనర్జీ ప్రభుత్వంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు

లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడి

- 250 మందికిపైగా మృతి
- కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన వెంటనే లెబనాన్‌పై ఈ దాడులు
- తమ మిత్రపక్షాలపై కూడా దాడులు చేయకూడదని ఇరాన్ డిమాండ్ చేయగా.. ఇజ్రాయెల్ అంగీకరించలేదు

వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో బొత్సనే చెప్పారు

- వైఎస్ చనిపోయిన సమయానికి ఎక్కడున్నారో జగన్ చెప్పాలి
- వైఎస్ చనిపోయారని తెలియకముందే జగన్ సంతకాలు సేకరించారు
- వైఎస్ మరణంపై చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారు
- జగన్‌పై నిప్పులు చెరిగిన అచ్చెన్నాయుడు

అమరావతి

తండ్రి మరణం నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు సేకరించిన వ్యక్తి జగన్ అని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మార్చుకుని ఒక్క అవకాశం అంటూ రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశాడని దుయ్యబట్టారు. సీఎం పదవి కోసం బాబాయి వైఎస్ వివేకాను హత్యచేసిన విషయం చిన్నపిల్లాడిని అడిగినా చెబుతారన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు తన చెల్లి పాదయాత్ర ఎలా చేసిందో చూశామన్నారు. పార్టీ కోసం కష్టపడిన చెల్లెలికి ఆస్తిని కూడా ఇవ్వకుండా బయటకు పంపేసిన పరిస్థితి చూశామని ధ్వజమెత్తారు. " ఒక్క అవకాశమంటూ రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయానికి ఎక్కడున్నారో జగన్ చెప్పాలి. ఇతర రాష్ట్రాల్లో ఉండాల్సిన అవసరం జగన్‌కు ఎందుకో చెప్పాలి. వైఎస్ చనిపోయారని తెలియకముందే జగన్ సంతకాలు సేకరించారు. వైఎస్ మరణంపై చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారు. వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో - మిగతా3లో



స్త్రీలనే కాదు- పురుషులను కూడా అనుమతించని ఆలయాలున్నాయి

- శబరిమల అంశంపై సుప్రీంకోర్టులో మూడో రోజు కొనసాగుతోన్న విచారణ
- కేంద్రం తరఫున వాదనలు సమర్పించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా
- దేశంలోని కొన్ని ఆలయాల్లో పురుషులకు అనుమతి లేదని పేర్కొన్న కేంద్రం

పోలవరం సాయిబాబా ఆలయంలో ఘనంగా అన్నసమారాధన మండవల్లి దంపతుల సేవాలి

తత్పరతపై ప్రశంసల జల్లు

పోలవరం

(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) స్థానిక పోలవరం గ్రామంలో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద ప్రతి గురువారం నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా కొనసాగుతోంది. ఈ వారం జరిగిన అన్నదాన సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా ప్రసాదాన్ని స్వీకరించారు. ఆదర్శంగా నిలుస్తున్న మండవల్లి దంపతులు పోలవరం నివాసితులైన మండవల్లి వీర వెంకట సత్య నాగేశ్వరరావు (నగేష్) మరియు రమణి దంపతులు ఈ అన్నసమారాధన సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ప్రతి గురువారం ఆలయానికి విచ్చేసే భక్తులకు స్వయంగా అన్నదాన కార్యక్రమం చేపడుతూ, వారు తమ సేవాభావాన్ని చాటుకుంటున్నారు. సమాజ సేవలో వారు చూపిస్తున్న చొరవ మరియు దీక్ష గ్రామస్తులకు, ఇతర భక్తులకు ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు కొనియాడారు.

ఆలయ కమిటీ అభినందనలు

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు శ్రీ దత్తసాయి సేవా సంఘం ప్రతినిధులు మండవల్లి దంపతులను ఘనంగా అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ: "మండవల్లి కుటుంబ సభ్యుల సేవా దృక్పథం అభినందనీయం. శ్రీ దత్తాత్రేయ సాయిబాబా వారి కరుణాకటాక్షాలు ఆ దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాము. భగవంతుని అనుగ్రహంతో వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థిస్తున్నాము." గ్రామంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, సేవా స్ఫూర్తి మరింత విస్తరించాలని గ్రామ పెద్దలు మరియు భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలియజేసింది.

చెరువుల్లో పూడిక తీత, నీటి నిల్వ సామర్థ్యం పెంపు పై ఎమ్మెల్యే బీవీ పరిశీలించారు

నందవరం ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి): జలధార--జల హారతి కార్యక్రమంలో భాగంగా నీటి భద్రత – సాగు నీటి సంఘాల బాధ్యత గురించి, చెరువుల్లో పూడిక తీత, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, భూగర్భజలాలను పెంచడం తదితర అంశాలపై గ్రామ ప్రజలు, సాగు నీటి సంఘాల ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి. నందవరం మండల కేంద్రంలో తిమ్మారెడ్డి కుంట చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం మొత్తం 4 దశల్లో నిర్వహించ బడుతుందని తెలిపారు. మొదట 10 రోజుల్లో పనుల గుర్తింపు, అనంతరం నిధుల మంజూరు, తరువాత 70 రోజుల్లో పనుల అమలు, చివరగా 5 రోజులు రిపోర్టింగ్ మరియు డాక్యుమెంటేషన్ చేపడతారని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు జరిగి రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు.అనంతరం బంగారమ్మ ఆలయాన్ని మరియు వాల్మీకి మహర్షి విగ్రహాన్ని సందర్శించారు. అనంతరం ఎన్‌టీఆర్ సుజల ఆర్ఓ తాగునీటి ప్లాంట్ ను ప్రారంభించారు.అలాగే డయాలిసిస్‌తో బాధపడుతున్న హేమరాజు మరియు పక్షవాతం సమస్యతో బాధపడుతున్న లక్ష్మీదేవమ్మ ను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కురువ మల్లయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు, బీసీ సెల్ అధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, మాజి జిల్లా వైస్ చైర్మన్ పుష్పవతి, మండల కన్వీనర్ కాశీం వలి, సహకార చైర్మన్ గోపాల్,ప్యాక్స్ అధ్యక్షులు, నీటి సంఘాల ప్రతినిధులు, ఎల్ఎల్‌సీ డీఈ, ఏఈ, సంబంధిత శాఖల సిబ్బంది, మండల కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ లో పశువుల సంతను ప్రారంభించడమైనది.

గోపవరం ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి న్యూస్) బద్వేలు ప్రాంతంలోనీ ఏడు మండలాలు ప్రజలకు అనగా బద్వేలు, అట్లూరు, గోపవరం, బి కోడూరు, పోరుమామిళ్ళ, కలసపాడు కాశినాయన మండలములోగల రైతు సోదరులకు, ప్రజలకు మరియు మేకలు, గొర్రెల పెంపకదారులకు అమ్మకముదారులకు ఒక గొప్ప అవకాశం బద్వేల్ లో నీ సిద్ధవటం రోడ్ మార్కెట్ యార్డు నందు తేది 10.04.2026 నుండి పశువుల సంత జరుపబడునని . ఇందుకు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని అందరికీ పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాం. వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి

ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో బద్వేలు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ముందు భాగాన ఆరవ సంవత్సరం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఫ్రెండ్స్ సేవా సంఘం అధ్యక్షులు లాయం యోగయ్య సూచనల మేరకు ఎస్ఎస్సి 83 84 బ్యాచ్ మిత్రులందరూ హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి వెంకటసుబ్బారెడ్డి. హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండుతున్న ఎండల్లో పేద ప్రజలకు పాదచారులకు చిరు వ్యాపారస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే స్థలంలో ఫ్రెండ్స్ సేవా సంఘం వారు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు గత ఐదు సంవత్సరాల నుండి పాఠశాల ముందు భాగాన మిత్రులందరూ సేవలందిస్తూ చలివేంద్రాన్ని నిర్వహిస్తూ గతంలో మజ్జిగ మంచినీరు సంగటి కార్యక్రమాలను కొనసాగించినందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి గంగసాని సాంబశివారెడ్డి, చలివేంద్రం నిర్వాహకులు గంటా రాజశేఖర్, ఆయుబ్ ఖాన్, ఊరుబిండి జయరాం రెడ్డి, జెపి రవికుమార్ కార్యవర్గశీ అబ్దుల్ సత్తార్, మోడెం బాలయ్య, బింగిమల్ల సుబ్రహ్మణ్యం, ఎం చంద్రశేఖర్ టి. సుబ్బారావు, బోవిల్ల రామచంద్ర రెడ్డి, పాపుదిప్పు మురళీకృష్ణారెడ్డి, కొర్రపాటి శ్రీనివాసులు,ఏసి సుబ్బారెడ్డి, ఎం సుబ్బారావు, ఓలేటి శంకరయ్య, వేల్పుల నరసింహులు ఖాజాఅహ్మద్, షేక్ మస్తాన్ తదితర మిత్రులందరూ పాల్గొన్నారు.

జాతీయ నూనెగింజల మిషన్ రైతులకు అవగాహన సదస్సు డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి

ఎమ్మిగనూరు 09(ప్రజా జ్యోతి): మండల పరిధిలో ని జాతీయ నూనెగింజల మిషన్ పథకం కింద నంద్యాల జిల్లాకు చెందిన రైతులు కేవీకే బనవాసికి ఎక్స్‌పోజర్ విజిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీకే బనవాసి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. కె. రాఘవేంద్ర చౌదరి, గడివేముల హీూూ శ్రీ పవన్ కుమార్, ణ=జ ూూ శ్రీ కిరణ్ కుమార్ రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. రాఘవేంద్ర చౌదరి కేవీకే సేవలు, ఎణూూ పద్ధతిలో ఎర్రందు మరియు పత్తి సాగు, నేల పరీక్షల ప్రాముఖ్యత, గ్రీన్ మాన్యూర్ పంటలు, పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలపడం, బ్రైకోడెర్మా విరిడే తయారీ, ఎఫ్‌వైఎం తో పాటు నీమ్ కేక్ వినియోగం వంటి అంశాలను వివరించారు. అలాగే వేసవిలో పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష నిపుణుడు ఎన్. తేజ కుమార్, పత్తి ప్రత్యేక ప్రాజెక్ట్‌కు చెందిన రైతులు మరియు వై పి స్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఉద్యమ పునర్నిర్మాణానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య

దువ్వూరు, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ నాయకత్వంలో గురువారం దువ్వూరు మండల కేంద్రంలోని బండి వారి కళ్యాణమండపంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సి వెంకట నారాయణ మాదిగ మరియు జిల్లా కార్యదర్శి సారబాల నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో కడప జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న అవార్డు గ్రహీత దండు వీరయ్య మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఏపీ ఎమ్మార్పీఎస్ ఉద్యమ పునర్నిర్మాణానికి కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ కమిటీలు వేయాలని కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు. జిల్లాలో ఉన్నటువంటి రాష్ట్ర జిల్లా నాయకులను జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి నియోజకవర్గాల ఇన్చార్జిలను నియమిస్తానని తెలియజేశారు. అదేవిధంగా యుగానికి ఆరంభం ఉగాది. ఉగాది పర్వదినాన జలమే తల్లిగా శంఖ మే తండ్రిగా జలప్రళయంలో స్వయంభుగా ఉద్భవించిన మాదిగల మూలపురుషుడైన శ్రీ శ్రీ ఆది జాంబవంతుని జయంతినీ పురస్కరించుకొని జూన్ 15 2026 తేదీన అఖిలభారత ఆది జాంబవ మాదిగల దినోత్సవాన్ని చెన్నైలో నిర్వహించబోతున్నమన్నారు.ఈ సమావేశానికి దక్షిణ భారతదేశంలోని తమిళనాడు, కేరళ ,తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల నుంచి మాదిగ ప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో దప్పు చర్మకారుల రాష్ట్ర అధ్యక్షులు కే నాగభూషణం,మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విఓసి ఎల్లయ్య మాదిగ,రాష్ట్ర కార్యదర్శి సాకే బాల లక్ష్మయ్య మాదిగ రాష్ట్ర కార్యదర్శి , బి ఎస్ కర్ణ మాదిగ రంగ గాళ్ళ నరసింహులు మాదిగ, నాగిపోగు వెంకటలక్ష్మమాదిగ,రమాదేవి మాదిగ దుబ్బల్ల వెంకటరమణ,బాల పెద్దన్న, కామనూరు చిన్నయ్య మాదిగ, శ్రీరామ ఓబులేష్ మాదిగ, జిల్లా జిల్లా కార్యదర్శి ఆరోగ్యం మాదిగ,చింతకుంట ఓబయ్య మాదిగ, మదూరు ఓబయ్య మాదిగ,వెంకటసుబ్బయ్య ,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత - ఆరోగ్య భద్రత

జిల్లా మలేరియా అధికారి మనోరమ

బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటామని, జిల్లా మలేరియా అధికారి మనోరమ అన్నారు. మండలంలోని ఏ ఆర్ పురంలో గురువారం జిల్లా మలేరియా అధికారి విలేజ్ హెల్త్ క్లినిక్ మరియు ఇంటింటి లార్వా, ఫీవర్ సర్వేలో పాల్గొన్నారు. సిహెచ్ఓ శిరీషను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దోమ ద్వారా చికెన్ గున్యా, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు వస్తాయన్నారు. దోమలను లార్వాదశలోనే అంతం చేయాలన్నారు. దోమ పుట్టకూడదు, కుట్టకూడదన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే డ్రైడే పాటించి ,ఇంటిలో ఉన్న నిల్వ నీటిని తొలగించి, పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉండటం వలన ఉదయం 10 కే పనులను ముగించుకుని, తిరిగి సాయంత్రం 5 గంటలకు బయటకు పోవాలన్నారు. ఓ ఆర్ ఎస్ ,మజ్జిగ, టెంకాయ నీళ్లు తీసుకొని వేసవిలో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడిఏమాలజిస్ట్ ఖాజా మేధాన్, మలేరియా సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ, వైద్య సిబ్బంది వీరి జనార్దన్ రావు, శ్రీరామయ్య వెంకటసుబ్బయ్య , సి హెచ్ ఓ శిరీష ,ఆశ ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వలస కూలి పిడుగుపాటుకు యువకుడు మృతి మరొకరికి తీవ్ర గాయాలు

-- సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కోలుకుంటున్న మరో యువకుడు జగన్

ఎమ్మిగనూరు 09(ప్రజా జ్యోతి): మండ ల పరిధిలోని ఏనుగు బాల గ్రామానికి చెందిన కొన్ని కుటుంబాలు గ్రామంలో ఉపాధి లేనందున మిరపకాయలు తెంపే పని నిమిత్తం గుంటూరు జిల్లా సత్తనపల్లి మండలం కటవారి పాలెం గ్రామానికి వలస వెళ్లారు వాతావరణ పెను మార్పు ల వల్ల తీవ్రమైన గాలులు, ఉరుముల మెరుపులతో ఒకేసారి విరుచుకు పడడంతో వలసకు వెళ్లిన కర్నూలు జిల్లా ఎమ్మిగ నూరు మండలం ఏనుగు బాల గ్రామానికి చెందిన పారే బజారి ఒకానొక్క కుమారుడు పారే సురేష్ పిడుగుపాటుకు అక్కడికక్కడే మృతి చెందాడు, మిరపకా యలు తెంపే పనులు నిమగ్నమైన ఇంకొక యువకుడు జగన్ అనే యువకుడు తీవ్రంగా గాయపడినాడు, గాయపడిన యువకుడ్ని మెరుగైన చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు, పిడుగుపాటుకు మరణించిన సురేష్ మరణంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకున్నాయి, అయితే మృతుడు పారే సురేష్ తండ్రి చిన్నతనంలోనే మరణించడం అలాగే ఇప్పుడు సురేష్ పిడుగుపాటుకు మరణించడం కుటుంబానికి తీరనిలోటు, పారే సురేష్ మరణ వార్త తీసుకున్న బంధువులు రక్తసం బంధీకులు బోరున విలపించారు, పారే సురేష్ (21) కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు, ఉన్నత అధికారులను, మరియు ప్రభుత్వాన్ని కోరుకున్నారు.

ఆత్మీయులు గృహప్రవేశంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి

మాజీ ఎమ్మెల్యే విశ్వతో పాటు నూతన గృహం ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీపీ వీరన్న,ఎంపీపీ కరణం పుష్పావతి భీమరెడ్డి.

ఏప్రిల్ 9 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :- విడపనకల్లు మండలం గడేకల్ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ తాసి సుశీల ఉమాశంకర్ యొక్క నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సుశీల మరియు ఉమాశంకర్ కు శుభాకాంక్షలు తెలుపుతూ, అభినందనలు తెలిపి, ఇంటిల్లిపాది ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.అంతకుముందు ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే విశ్వకు ఎంపీపీ కరణం పుష్పావతి భీమరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమాలు శాలువాతో సన్మానించి, పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు,కార్యకర్తలతో కాసేపు ముచ్చటించి, గ్రామంలోని ప్రజాసమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే విశ్వత పాటు గృహప్రవేశ కార్యక్రమానికి జిల్లా అధికారి ప్రతినిధి సిపి వీరన్న,వైసీపీ సీనియర్ నాయకుడు కరణం భీమిరెడ్డి,హంపయ్య,ప్రసాద్,మేకల చిన్న తిమ్మన్న, ధనుంజయ్య రెడ్డి,శివారెడ్డి,అశోక్ రెడ్డి, ఇతర గ్రామ వైసిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

ఫాదర్ ఫెర్రర్ 106 వ జయంతి సందర్భంగా భోజన వసతి ఏర్పాటు చేసిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ బద్దే నాయక్

కంబదూరు ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కళ్యాణదుర్గం నియోజక వర్గ పరిధిలోని ,కుందుర్పి మండల కేంద్రంలోని గురువారం ఆర్డిటి వ్యవస్థాపకులు, పేద ప్రజలకు అన్ని విధాలుగా సేవలు అందించి, కల్పతరువుగా నిలిచిన డాక్టర్ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106 వ జయంతి జరుగ గా, బ్రహ్మసముద్రం ,శెట్టూరు,కంబదూర్ ,కుందుర్పి మండలాల నుండి వేలాది మంది లబ్ధిదారులు తరలి వచ్చారు.జయంతి ఉత్సవాలకు విచ్చేసిన వారందరికీ ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ బద్దే నాయక్ భోజన వసతి ఏర్పాటు చేశారు.ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న బద్దే నాయక్ , చేస్తున్న సామాజిక సేవలను గుర్తించిన మంచో ఫెర్రర్ అతనికి శాలువా కప్పి సత్కరించారు

ఏబీఎన్ రాధాకృష్ణను అరెస్టు చేయాలని వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో డీఎస్పీకి ఫిర్యాదు

గుంతకల్లు ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి): ఏబీఎన్ ఎండి రాధాకృష్ణ మహిళలను కించపరిచేలా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఏబీఎన్ రాధాకృష్ణ పై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజక వర్గం సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తో కలిసి మాజీ ఎమ్మెల్యే వెంకటరామి రెడ్డి క్యాంపు కార్యాలయం నుండి డిఎస్పి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి డిఎస్పి కార్యాల యం ముందు ధర్నా నిర్వహిం చి డిఎస్పి కార్యాలయంలో నైరుతి రెడ్డి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నైరుతి రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎప్పుడూ ఎక్కడా లేనివిధం గా ఏబీఎన్ రాధాకృష్ణ ఏబీ ఎన్ లో కొత్త పలుకు పేరుతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధి నేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని, పార్టీని ముఖ్యంగా పార్టీ నాయకుల మహిళలను నీచ,నికృష్టమైన భాషతో దూషించిన వైనం అందరికీ తెలిసిందే. అయితే చేసిన తప్పుకు క్షమాపణ చెప్పకపోగ మరింత దిగజారి ప్రవర్తిస్తున్న తీరుకు నిరసనగా వారికి వత్తాసు పలుకుతున్న కూటమి నేతల తీరును వెతిరేకిస్తూ, ఏబీఎన్ రాధా కృష్ణ, తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తుల పైన చర్యలు తీసుకోని వెంటనే ఏబీఎన్ రాధాకృష్ణ ను అరెస్టు చేయా లని, ఏబీఎన్ ప్రసారాలు పత్రికను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో వైఎస్ఆర్సి పి ప్రజా ప్రతినిధులు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, మండల, పట్టణ నాయకులు గ్రామ మాజీ సర్పంచులు, మహిళా, యువజన, విద్యార్థి, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ మరియు వివిధ అనుబంధ విభాగాల నాయ కులు, కార్యకర్తలు, అభిమా నులు పాల్గొన్నారు.

ఫాదర్ ఫెర్రర్ సేవలు మరువలేనివి

కంబదూరు ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కళ్యాణదుర్గం నియోజక వర్గంలోని,కుందుర్పి మండల కేంద్రం లో వెలసిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆలయం నందు , దివంగత మహానుభావుడు అయిన అనంతపురం ఉమ్మడి జిల్లా కు అనంత తండ్రి గా కీర్తించబడిన ఫాదర్ విగ్రహానికి సీనియర్ జర్నలిస్ట్ ఓబగానిపల్లి ముత్యాలప్ప,రాయలసీమ జిల్లాల గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఐపార్సపల్లి సూర్యనాయక్ లు గురువారం పూలమాల వేసి వినమ్రంగా నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1969 వ సంవత్సరంలో స్పెయిన్ దేశం నుండి కరువు రక్కసి తో అల్లాడుతున్న అనంతపురం జిల్లా లో అడుగు పెట్టి, జిల్లా వ్యాప్తంగా కాలి నడక తో పల్లెలన్నీ కలియ తిరిగి పరిస్థితితుల ను కళ్ళారా చూసి ,చలించిపోయిన ఆ మహానుభావుడి ఆర్డిటి అనే సామాజిక సేవా సంస్థ ను స్థాపించారని అన్నారు. గత 52 సంవత్సరాలుగా ఏపీ రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాలో విద్య ,వైద్య పరంగా, సామాజిక చైతన్య పరంగా ఇలా ఏ ప్రాంతానికి, ఏ సామాజిక వర్గానికి ఏమి కావాలో ప్రణాళికలను రచించి అంచెలంచెలుగా సేవలను విస్తృత పరిచి అనంతపురం జిల్లా పేద ప్రజలకు ప్రత్యక్ష దేవుడిగా నిలిచాడని వారు ఈ

సందర్భంగా కొనియాడారు.గత ఏడాది కాలం పాటు సంస్థ పేరిట ఎఫ్ సి ఆర్ ఏ ప్రకారం రెన్యువల్ చేయాలన్న ప్రజా ఉద్యమం తో , కేంద్ర ప్రభుత్వం స్పందించి రెన్యువల్ చేయడం హర్షించదగ్గవిషయమని అన్నారు.అధికారంలో ఉంటున్న ప్రభుత్వాలు చేయలేని రీతిలో ఆర్డిటి సంస్థ సేవలందించి ,ప్రజల గుండెల్లో సముచిత స్థానాన్ని , చెరగని అభిమానాన్ని సంపాదించుకుందని అన్నారు. సంస్థ ఆరోజుల్లో ఈ జిల్లాలో స్థాపించక పోయి ఉంటే ,అనంత ప్రజల అవస్థలు అనంతంగా ఉండి పోయేవని అన్నారు. ఏదీ ఏమైనా ఆ మహానుభావుడి సేవలు చిరస్మరణీయమని చెప్పుకొచ్చారు.

వొకేషనల్ విద్య విద్యార్థుల భవిష్యత్తు కు బంగారు బాటలు

బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) బద్వేల్ పరిసర ప్రాంత ప్రజలకు వృత్తి విద్యా కోర్సులను అందుబాటులో ఉంచి విద్యార్థుల భవిషత్తు కు రాచపుడి నాగభూషణం విద్యాసంస్థలు బంగారు బాటలు వేస్తాయని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వి.నరసింహారెడ్డి అన్నారు. నేడు బద్వేల్ నాగభూషణం వొకేషనల్ జూనియర్ కళాశాలలో జరిగిన ఫేర్వెల్ డే సెలబ్రేషన్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వొకేషనల్ విద్యకు భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. వొకేషనల్ విద్య అనేది ఒక సేవామార్గమని ప్రజలకు సేవచేసే అవకాశాన్ని విద్యార్థులకు కల్పించినందుకు కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలపాలని బద్వేల్ దివ్య హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా! క్రాంతి కుమార్ అన్నారు.విలువలతో కూడిన విద్యే ఒక మంచి వ్యక్తిత్వాన్ని అలవాటు చేస్తుందని, విద్యార్థుల కు చదువుతో పాటు ఉన్నత లక్ష్యాలను సాధించడంలో ఈ విలువలు సహాయపడతాయని బద్వేల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డా! యం. సుబ్బారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ సంజీవని హాస్పిటల్ ఎం.డి. డా. వై. సరస్వతి, పద్మావతి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, సంజీవని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా! వి. సుమన్ కోట వి. మురళీధర్ రెడ్డి, శ్రీ రాచపుడి నాగభూషణం విద్యాసంస్థల పరిపాల అధికారి రాచపుడి వెంకట సాయి కృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ బాల ఓబులేసు, పారామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ షాహిన, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ దేవి, కోఆర్డినేటర్ డా! అశోక్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ గంగరాజు, జజు డా!రామసుధ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎబిఎన్ రాధాకృష్ణను అరెస్టు చేయాలి

మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు-

పార్టీ అధ్యక్షులు అదేశాలు మేరకు

బుట్టాయగూడెం ఏప్రియల్ 09 (ప్రజాజ్యోతి):- రాష్ట్ర మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎబిఎన్ ఛానల్ రాధాకృష్ణ రాష్ట్ర మహిళలందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని, అలాగే రాధాకృష్ణను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పోలవరం మాజీ శాసన సభ్యులు తెల్లం బాలరాజు బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్ లో గురువారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాలరాజు భార్యను చెల్లిగా అభివర్ణించిన ఎబిఎన్ రాధాకృష్ణ పై ఆగ్రహం వ్యక్తంచేశారు.బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర మహిళా లోకానికి రాధాకృష్ణ తక్షణమే బహిరంగ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో దళితులకు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో వైసిపి మండల కన్వీనర్ అల్లూరి రత్నాజి,జడ్పిటిసి మొడియం రామతులసి, వైస్ ఎంపిపి గుగ్గలోతు

మోహన్ రావు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు తాళ్లూరి ప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆరేటి సత్యనారాయణ,సయ్యద్ బాజీ,ఎస్సి సెల్ అధ్యక్షులు కోరం దుర్గారావు, బుట్టాయిగూడెం సొసైటీ మాజీ అధ్యక్షులు కలగర నాని, ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్ లు,నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మే 1 నుండి గృహ గణన సర్వే

తహసిల్దార్ సాయిరాజు

పోలవరంలో ఎన్యూమరేటర్లకు మూడు రోజుల శిక్షణ ప్రారంభం

(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) దేశంలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ విధానంలో నిర్వహించనున్న గృహ గణన 2027 సర్వేను విజయవంతం చేయాలని పోలవరం తహసిల్దార్ సాయిరాజు పిలుపునిచ్చారు. పోలవరం మండలంలోని వెలుగు కార్యాలయంలో గురువారం ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన అధ్యక్షతన ప్రారంభించారు.

శిక్షణ కాలం:
ఏప్రిల్ 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ తరగతులు జరుగుతాయి.

అంశాలు:
డిజిటల్ పరికరాల వాడకం, మొబైల్ యాప్ నిర్వహణ, డేటా ఎంట్రీ ప్రక్రియపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇస్తున్నారు.

మాస్టర్ ట్రైనర్లు:
ఉప్పే మహాలక్ష్మయ్య, మూర్తిలు ఎన్యూమరేటర్లకు సర్వేపై పూర్తి అవగాహన కల్పించారు.

మే1 నుండి క్షేత్రస్థాయి సర్వే:
అనంతరం తహసిల్దార్ సాయిరాజు మాట్లాడుతూ, మే 1వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు నెల రోజుల పాటు మండలవ్యాప్తంగా గృహ గణన సర్వే జరుగుతుందని తెలిపారు. సేకరించిన సమాచారాన్ని ఎన్యూమరేటర్లు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. "ప్రజలందరూ తమ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు సహకరించి, వారు అడిగే ప్రశ్నలకు సరైన సమాచారం అందించి ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి."సాయిరాజు, తహసిల్దార్ ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కంభంపాటి శ్రీనివాసరావు, ఏఎస్ఓ నవత, ట్రైనర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పాతపట్నం విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి.

ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం.నరేష్. పాతపట్నం గ్రామ పరిధిలోని పలు వీధుల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పైల బాబ్జి పర్సన్ అధ్యక్షుడు సైలెంట్ సతీష్ ఆధ్వర్యంలో ఏపీ ఈ డి సి ఎల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు పాతపట్నంలోని పలు వీధుల్లో దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన పాత ఐరన్ స్తంభాలు తుప్పు పట్టి అత్యంత ప్రమాదకరంగా మారాయని ప్రజల భద్రత దృశ్య వాటి వెంటనే కొత్త సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు అలాగే బాలాజీ నగర్ విద్యానగర్ నీలకంఠాపురం వంటి చాలా కాలనీలో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు ఆవశ్యకతను అధికారుల తీసుకెళ్లారు గ్రామంలోనిఅమ్మవారి గుడి కాలనీలోని ఇతర వీధుల్లోని లొ వోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉందని దీనివల్ల గృహోపకరణాలు పాడవుతున్నాయని పేర్కొన్నారు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పీజీఆర్ఎఫ్ చైర్మన్ మరియు ఉన్నత అధికారులు స్పందించి ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు ఈ కార్యక్రమంలో పైల బాబ్జి, సైలాడ సతీష్ అక్కంద్ర సన్యాసిరావు, శ్రీరామ్ దుర్గాప్రసాద్, గోరిశెట్టి దుర్గారావు, ఇప్పిలి మురళి, ప్రశాంత్ కుమార్ పాడి, ఏడుకొండలు, దాసరి నీలకంఠం,మద్దిల సంతోష్,నల్లి సుభాష్ టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు పాతపట్నం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కార్యకర్తలే కూటమి కి అధినేతలు.

కార్యకర్తే అధినేత అన్న మాటను ఆచరణలో పెడుతున్న ఎమ్మెల్యే ఎంజీఆర్.

ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం ఇకపై నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తను కలిసి సమస్యలు పరిష్కరిస్తా అన్న శాసనసభ్యులు మామిడి గోవిందరావు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం. తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మై టి.డి.పి యాప్ ఇన్స్టాల్ చేసుకుని పార్టీ ఇచ్చిన టాస్కులను మరియు నియోజకవర్గంలో చేసిన కార్యకలాపాలను యాప్ లో అప్లోడ్ చేయాలి క్యాడర్ కు దిశనిర్దేశం చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో శాసనసభ్యులు వారి కార్యాలయం నందు కార్యకర్తే అధినేత సమావేశం కార్యకర్తలతో కలిసి నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్యకర్తే అధినేత అనే మాటలను తెలుగుదేశం పార్టీ ఆచరణలో పెట్టింది.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం అని అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని సంస్థాగత నిర్మాణం తెలుగుదేశానికి ఉందన్నారు.ఈ మేరకు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తానని, వారి యొక్క సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని అన్నారు.ఈ సమావేశంలో మండలాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫాదర్ ఫెర్రర్ సేవలు అజరామరం..

కంబదూరు ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, ఆర్డిటి,వ్యవస్థాపకులు ,ఉమ్మడి అనంతపురం జిల్లా పేద ప్రజల ఆసరా, కటిక పేదరికం లో మగ్గుతున్న నిరుపేదల ఆశాజ్యోతి, గుండె చప్పుడు, అనంత పేదప్రజల కు అనంత పిత (అనాథ, అభాగ్యుల తండ్రి) గా కీర్తించబడి , దివికెగిసిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106 వ జయంతి శుభ సందర్భంగా గురువారం వినమ్ర నివాళి అర్పిస్తూ, ఆ మహానుభావుడి సేవలు అజరామరం అంటూ కొనియాడిన అనంతపురం జడ్పీ మాజీ విపక్ష నేత, కళ్యాణదుర్గం టీడీపీ ముఖ్య నాయకులు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి.

మానవతా మూర్తి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవలు చిరస్మరణీయం

విన్సెంట్ ఫెర్రర్ చూపిన సేవా మార్గంలో యువత ముందుకు సాగాలి

– ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎస్.కెంచప్పలి

హోళగుంద, ఏప్రిల్ 9,ప్రజా జ్యోతి న్యూస్ – మానవతా సేవకు ప్రతీకగా నిలిచిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి వేడుకలను మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో ఆర్ డి టి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎస్. కెంచప్ప పాల్గొని, ఫాదర్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కెంచప్ప మాట్లాడుతూ, పేదల పట్ల అపారమైన సేవాభావంతో తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని కొనియాడారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిదని పేర్కొన్నారు. ఆయన స్థాపించిన రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్ డి టి) ద్వారా విద్య, వైద్యం, మహిళా సాధికారత మరియు వికలాంగుల సంక్షేమం వంటి అనేక రంగాల్లో అమూల్యమైన సేవలు అందుతున్నాయని తెలిపారు. ఫాదర్ చూపిన సేవా మార్గంలో యువత ముందుకు సాగాలని, ఆయన ఆశయాలను సమాజానికి

మార్గదర్శకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి మహానుభావుల జయంతులు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, వారి ఆలోచనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిబిటి ఆంజనేయులు, ముకమ్మ, నాగప్ప, పతి, శివకుమార్, కెంచప్ప, అంజనప్ప, రంగప్ప, ఈరప్ప, శేషి, వీరేష్, నాగ, పకీరప్ప, శివలింగ, మౌల మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులను యస్సీ లుగా గుర్తించాలి

బేడ,బుడగ జంగాలకు అడ్డుగా ఉన్న జీ.ఓ.144 ను వెంటనే రద్దు చేయాలి

ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి) దళితులు క్రైస్తవం లోకి మారితే ఎస్సీ హోదా రద్దు అని మార్చి 24న గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించేలా కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని దళిత క్రైస్తవుల ను యస్సీ లుగా గుర్తించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవ సహాయం, డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగ లు కోరారు.గురువారం వారు సంయుక్తంగా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 15,25 లను నేరుగా ఉల్లంఘించేలా తీర్పు ఉందన్నారు. ఆర్టికల్ 15 ప్రకారం మతం,కులం ఆధారంగా వివక్ష చూపరాదని రాజ్యాంగం స్పష్టంగా చెబుతుందన్నారు. ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి పౌరుడు తనకు నచ్చిన మతాన్ని ఆచరించే, అనుసరించే హక్కును, ప్రచారం చేసుకునే స్వేచ్ఛను రాజ్యాంగం కల్పించిందన్నారు. బౌద్ధమతం,సిక్కు మతం మాదిరిగానే క్రైస్తవ్యం లోకి వెళ్ళిన దళితులకు ఎస్సీలుగా గుర్తించేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి

మార్గదర్శకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి మహానుభావుల జయంతులు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, వారి ఆలోచనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిబిటి ఆంజనేయులు, ముకమ్మ, నాగప్ప, పతి, శివకుమార్, కెంచప్ప, అంజనప్ప, రంగప్ప, ఈరప్ప, శేషి, వీరేష్, నాగ, పకీరప్ప, శివలింగ, మౌల మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవితాలలో వెలుగులు నింపాలని దళిత నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మూడుసార్లు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపినప్పటికీ కేంద్రంలో కదలిక లేకపోవడం శోచనీయమన్నారు. జీవో 144 రద్దు కాకపోతే రాయలసీమలోని బేడ బుడగ జంగాల పసిపిల్లలు బడిని వదిలి గుడులు ముందు బిక్షాటన చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. బేడ బుడగజంగాలు రాయలసీమలో ఉన్నారని 1965 నుండి నేటి వరకు ప్రభుత్వం నియమించిన కమీషన్ లు చెబుతున్నప్పటికీ వారికి న్యాయం చేయడంలో పాలకులు విఫలమయ్యారని ఆవేదన చెందారు. బుడగ జంగాల తీవ్రమైన సమస్య పరిష్కారం కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేడ,బుడగ జంగం అధ్యక్షులు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి చైర్మన్ డాక్టర్ ఎర్రకోట సంకుల మహాలింగప్ప, వైస్ చైర్మన్ యం.సురేష్ వరప్రసాద్, ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ కో–ఆర్డినేటర్ ఎల్ఐసి ఏవో పరిగెల భాస్కర్, దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెకంటి భాస్కర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహల్లి మహదేవ్ మాదిగ, దళిత జాగృతి వ్యవస్థాపకులు రోజా ఆర్ట్స్ ఉసేని, బేడ,బుడగ జంగాల జిల్లా నాయకులు రుద్రాక్షల బజారి, దళిత నాయకులు గుడికల్ స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు.

పెనుమదంలో 18 అభివృద్ధి పనులకు మంత్రి నిమ్మల రామానాయుడు శంఖుస్థాపన

పాలకొల్లు ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 9. పాలకొల్లు నియోజకవర్గం లోని మేజర్ పంచాయతీ అయిన పెనుమదం గ్రామంలో రూ. 4కోట్ల 49లక్షల నిధులతో చేపట్టే 17 అభివృద్ధి పనులకు గురువారం డా.నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు శంఖుస్థాపన చేశారు. పెనుమదం గ్రామం లో రామసేతువ కాలువ వద్ద నుండి పెనుమదం––పాలకొల్లు రహదారి నుండి బోనం నాని రైస్ మిల్లు వరకు రూ.144 లక్షలు తో సి.సి. వాల్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన కాజా మేజర్ డ్రెయిన్' గట్టు పై గ్రావెల్ రోడ్ రూ.19.8 లక్షలు వ్యయంతో నిర్మాణ పనులకు శంఖుస్థాపన 'రెవెన్యూ డ్రెయిన్' గట్టు పై గ్రావెల్ రోడ్ నిర్మాణ పనులకు రూ.25.6 లక్షలు శంఖుస్థాపన పెనుమదం బ్రాంచ్ కాలువపై, అనసూరి చెరువు నుండి 'మూడు బోధుల' పొలాల వరకు రూ.14.3 లక్షలు వ్యయంతో గ్రావెల్ పాత్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. మహాలక్ష్మి ఆలయం సమీపంలో, 'పెనుమదం మైనర్ బ్రాంచ్ కాలువకు రూ.40 లక్షలు సి.సి. వాల్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు.పెనుమదం – మట్టపర్రు గ్రామం –కాజా మేజర్ డ్రెయిన్'పై, మట్టపర్రు వంతెన నుండి పెనుమదం వంతెన వరకు గ్రావెల్ రోడ్ నిర్మాణ పనులకు రూ.43.87 లక్షలు వ్యయంతో శంఖుస్థాపన చేశారు. పెనుమదం గ్రామం – 'కాజా మేజర్ డ్రెయిన్'పై రూ.5.8 లక్షలు వ్యయంతో ర్యాంప్ నిర్మాణం. నిర్మాణ పనులకు శంఖుస్థాపన 'మట్టపర్రు కాలువ' మరియు 'పొలాల బోది' పై గ్రావెల్ రోడ్ నిర్మాణ పనులకు రూ.19.9 లక్షల వ్యయం తో శంఖుస్థాపన మట్టపర్రు మైనర్ డ్రెయిన్'పై రూ.28.95 లక్షలు వ్యయంతో చేపట్టే బాక్స్ కల్వర్టు నిర్మాణ పనులకు శంఖుస్థాపన మట్టపర్రు గ్రామం లో 'కాజ మేజర్ డ్రెయిన్'పై రూ.11.25 లక్షలు వ్యయంతో చేపట్టే ర్యాంప్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన అప్పిచెరువు రెవెన్యూ డ్రెయిన్' గట్ల పై గ్రావెల్ రోడ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన పెనుమదం గ చిట్టుగుంట వద్ద గల 'పెనుమదం నెం.1బ్రాంచ్ కాలువకు రూ.30 లక్షలు వ్యయం తో సిసి వాల్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన, పెనుమదం నెం.1 శాఖా కాలువ'పై, బుచ్చిరాజుపాక నుండి టెలిపాలెం పొలాల బోది వరకు రూ.15.2 లక్షలు వ్యయంతో గ్రావెల్ రోడ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన ఎస్.సి. రెజర్లపేట నుండి బురియల్ గ్రౌండ్ వరకు పెనుమదం నెం.2 బ్రాంచ్ కాలువపై కల్వర్టు నిర్మాణం. నిర్మాణ పనులకు రూ.10 లక్షలు వ్యయంతో శంఖుస్థాపన పెనుమదం నెం.2 శాఖా కాలువపై పశువైద్య ఆసుపత్రి వద్ద వాషింగ్ ర్యాంపు నిర్మాణ పనులకు రూ.5 లక్షలు వ్యయంతో శంఖుస్థాపన మేరీ మాత ఆలయం సమీపంలో చించినాడ కాలువకు సిసి వాల్ నిర్మాణ పనులకు రూ.7 లక్షలు వ్యయంతో శంఖుస్థాపన మంగలి వానిగొప్పులో రెవెన్యూ డ్రెయిన్‌పై గ్రావెల్ రోడ్ నిర్మాణ పనులకు రూ.12 లక్షలు వ్యయంతో శంఖుస్థాపన మంత్రి నిమ్మల రామానాయుడు చేశారు. ఈ సందర్భంగా మంత్రి రా మానాయుడును గ్రామ ప్రజలు కూటమి నాయకులు గజ మాలతో స్వాగతించారు. నియోజకవర్గం కూటమి నాయకులు స్థానిక నాయకులు మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

మెలియాపుట్టి: గుంతలు ఉన్నాయి చూచి వెళ్లండి

మెలియాపుట్టి (ప్రతినిది) ప్రజా జ్యోతి ఏప్రిల్ 09 మెలియాపుట్టి మండల పరిధిలో భరణికోట కాలనీ సమీపంలో అడ్డ కుల గడ్డ రహదారిపై గుంత ఏర్పడింది. ఈ రహదారి గుండా భరణికోట జక్కర వీధి, బంజారూ తది తీర గ్రామాలు వారు వెళ్ళనన్నారు. మండల కేంద్రానికి గిరిజనులు రావాలంటే ఈ మార్గమే ఆధారం. అందరూ ఏమాత్రం అదమరిచి ప్రయాణిస్తే పెను ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసిన ఎవ్వరూ పట్టించు కోవడం లేదని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు.

రెవెన్యూ శాఖపై గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో నేడు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

నంద్యాల ఎప్రిల్= 9 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్ 2027 మార్చి నాటికి రీ సర్వే 2.0 పూర్తి చేసి 1.12 కోట్ల కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను 22 ఏ నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఇతర సర్వీస్ ఇనాం లోని మరో లక్ష ఎకరాల భూములకూ విముక్తి కల్పించనున్నారు. దీని కోసం కొత్తగా చట్టం తీసుకురావాలని సీఎం ఆదేశించారు. 2016కు మందు ఏదైనా ప్రభుత్వ హౌసింగ్ స్కీంలో పట్టా పొందిన ప్రతి ఇంటికీ రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యాన్ని కల్పించాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. దీని వల్ల దాదాపు 75 లక్షల పేద కుటుంబాలకు లబ్ది చేకూరుతుంది. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి శ్రీ అనగాని సత్య ప్రసాద్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సాయిప్రసాద్, సీసీఎల్ఏ శ్రీమతి జయలక్ష్మితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మృతుడికి ఘన నివాళి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

నంద్యాల ఎప్రిల్ = 9 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అనుచరుడు, ఎంతో ఆత్మీయుడైన వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామానికి చెందిన సుబ్బరాయుడు అనారోగ్య సమస్యల కారణంగా గురువారం ఆత్మకూరు గరీబ్ నగర్ లో ని ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచిన వార్త ఎంతో బాధాకరమని, సమాచారం తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఉటా ఉటినా ఆత్మకూరుకు చేరుకొని సుబ్బరాయుడు పార్థివ దేహానికి బైరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సుబ్బరాయుడుకు సంతాపం తెలిపి, ఆయన కుటుంబ సభ్యులకు బైరెడ్డి సానుభూతి తెలిపారు. మంచి వ్యక్తిని కోల్పోయామని, ఇది చాలా క్లిష్ట సమయం, ఆయన భార్య, పిల్లలకు మనోధైర్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. నాకు అత్యంత సన్నిహితుడు, సుబ్బరాయుడు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని బైరెడ్డి అన్నారు. సుబ్బరాయుడు కుటుంబానికి అండగా ఉంటామని బైరెడ్డి భరోసా ఇచ్చారు. బైరెడ్డి వెంట బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, దక్షిణ మధ్య రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ నాగేశ్వరావు తదితరులు ఉన్నారు.

మహానంది క్షేత్రం టోల్గేట్ నిర్వాహకులు అక్రమ వసూళ్లు..

నంద్యాల ఎప్రిల్ = 9 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్ మహానంది పుణ్యక్షేత్రం టోల్గేట్ నిర్వహణదారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు బుధవారం బయటపడింది. ఎంతో దూరం నుండి శ్రీ మహానందీశ్వర కామేశ్వరి అమ్మవారిని దర్శించుకునేందుకు పలు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు మహానంది క్షేత్రానికి వస్తుంటారు. అదే అదునుగా క్షేత్రంలోని టోల్గేట్ టెండర్ దారులు వాహనదారుల నుండి అక్రమాలకు పాల్పడుతున్నట్లు తుఫాన్ వాహనానికి 80 రూపాయలు తీసుకోవాల్సిన టెండర్ దారులు 20 రూపాయలు అధికంగా వసూలు చేస్తూ మొత్తం 100 రూపాయలు తీసుకోవడంపై వాహనదారులు టెండర్ దారులపై మండిపడుతున్నారు. టోల్గేట్ ఆవరణలో బోర్డులో కూడా 80 రూపాయలే రాసి ఉన్నదని, ఇక్కడ మాత్రం 20 రూపాయలు అధికంగా వసూలు చేయడం ఏమిటని భక్తుల ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా దేవస్థాన అధికారులు స్పందించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న టోల్గేట్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడితే టెండర్ లైసెన్స్ ను రద్దు చేస్తాం...ఏఈఓ ఎర్రమల మధు..టోల్గేట్ అక్రమ వసూళ్లపై ఆలయ ఏఈఓ ను చరవాణి ద్వారా వివరణ కోరగా టోల్గేట్ చార్జెస్ గతంలో ఎలా ఉన్నాయో అలానే ఉన్నాయని, పెంచడం లాంటివి ఏమి చేయలేదని ప్రస్తుతం అధికవసులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎన్ని అడ్డంకులు ఎదురైనా రాంకో ఫ్యాక్టరీ ముట్టడి ఖాయం సిపిఐ భీమా

రైతు పోరుకు సిద్ధం.. నష్టపరిహారం చెల్లించే వరకు విశ్రమించేది లేదు!

నంద్యాల ఎప్రిల్ = 9 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్ నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం మొండి వైఖరిపై సిపిఐ జిల్లా సమితి సభ్యులు డి. శ్రీనివాసులు నిప్పులు చెరిగారు. ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న భారీ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న విపరీతమైన సిమెంటు దుమ్ము, ధూళి కారణంగా చుట్టుపక్కల పొలాల్లో పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం తక్షణమే స్పందించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా, ఈ నెల 10న నిర్వహించబోయే ఫ్యాక్టరీ ముట్టడికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఎవరు ఆపాలని చూసినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. పోలీసులను గానీ, ప్రభుత్వ యంత్రాంగాన్ని గానీ అడ్డం పెట్టుకుని ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. రైతుల కోసం ఎంతవరకైనా వెళ్తామని, భూమిని నమ్ముకున్న అన్నదాతలకు న్యాయం జరిగే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉండి పోరాడుతుందని భరోసా ఇచ్చారు. కాలుష్యం వల్ల దిగుబడి తగ్గి ఆత్మహత్యల దిశగా వెళ్తున్న రైతులను కాపాడుకోవడానికి ఎంతటి త్యాగనికైనా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నాలో కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ లో జరిగిన ఘటనపై తక్షణమే వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ యజమాని వెంకట్రాముడు పై ఫోక్సో, క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి

నంద్యాల ఎప్రిల్ = 9 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్ వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ లో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండగా హాస్టల్ నిర్వహిస్తూ ముగ్గురు విద్యార్థులు ఒక విద్యార్థిని మధ్య జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి టి ఆర్ యస్ ఎప్ విద్యార్థినిలకు రక్షణ కల్పించలేనటువంటి వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి, స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్ లో ఉన్నటువంటి వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్లో ఒక వింత ఘటన జరిగితే ఇంతవరకు కన్నెత్తి చూడని డిఇఓ యంఇఒ వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ పై ఎందుకు విచారణకు వెళ్లలేదు? ఎందుకు డిఇఓ ఎంఈఓ ఇంతవరకు స్పందించలేదు? వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ యాజమాన్యం నుండి డీఈవో, ఎంఈఓలకు ఎంత ముట్టిందో చెప్పాలి నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ విద్యా సంస్థల పర్యవేక్షణలో నిర్లక్ష్యం వేడాలి ఈ విషయంపై చలో ఆర్జెడి కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తాం ఎటువంటి మౌలిక సదుపాయాలు లేనటువంటి, మహిళా విద్యార్థులకు రక్షణ కల్పించకుండా చిన్నపిల్లలపై బాధ్యత లేకుండా ,డబ్బు సంపాదనే ధ్యేయంగా స్కూల్ నిర్వహిస్తూ, ఏ అధికారి వచ్చిన డోంట్ కేర్ అంటూ ఇష్టారాజ్యంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాల నిర్వహిస్తున్నటువంటి వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ యాజమాన్యంపై చెర్యలు తీసుకుంకుండా మామూళ్ల మత్తు వీడి డీఈఓ జనార్ధన రెడ్డి , ఎంఈఓ లు చర్యలు తీసుకోకపోతే కడప ఆర్ జే డి గారి పిర్యాదు చేయడం జరుగుతుంది అని టిఆర్ యస్ ఎప్ రాష్ట్ర అధ్యక్షుడు ఇండ్ల జయరాజు తెలిపారు. వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్లో ముగ్గురు విద్యార్థులు మరియు ఒక విద్యార్థిని మద్య చెప్పుకోలేనటువంటి ఘటన జరిగితే ఇంతవరకు విద్యాశాఖ అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ప్రశ్నించారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు జిల్లా విద్యాశాఖ అధికారులకు మండల విద్యాశాఖ అధికారులకు డబ్బులు ఇస్తే ఏం జరిగినా పట్టించుకోరా? ఎటువంటి చర్యలు తీసుకోరా? అని విద్యార్థి నాయకులుగా ప్రశ్నించారు. కావున తక్షణమే వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ లో జరిగినటువంటిఅ సంఘటన పైన డీఈఓ ఎంఈవోలు విచారణ చేపట్టకపోతే కడపలోని ఆర్జెడి కార్యాలయం నందు ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఓబులేసు కత్తి రమేష్ ఎరుకల ప్రసాద్ బయన్న రాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

నూతన తహసిల్దారుగా ఫణీంద్రుడు

విలేకరులతో మాట్లాడుతున్న చాగలమర్రి తహసిల్దార్ ఫణీంద్రుడు .....

చాగలమర్రి , ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి న్యూస్) ; చాగలమరి మండలం నూతన తహసిల్దార్ గా ఫణీంద్రుడు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఫుల్ అడిషనల్ చార్జి తాసిల్దారుగా విధులు నిర్వహించిన విజయ్ కుమార్ యధావిధిగా డిప్యూటీ తాసిల్దారుగా చాగలమర్రి మండల కేంద్రంలో తహసిల్దారు కార్యాలయంలో యధావిధిగా కొనసాగుతున్నారు. నూతన తాసిల్దారుగా విధుల్లో చేరిన ఫణీంద్రుడు అమరావతిలో సీ సీ ఎ ల్ఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చాగలమర్రి కి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, భూమి సర్వేలు, జనగణన, తదితర అంశాలపై సచివాలయ సిబ్బంది ద్వారా పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. వివిధ రకాల భూ సమస్యలను, రస్తా పోరంబోకు, వాగు పోరంబోకు, నదీ తీర ప్రాంతాలలోని అక్రమ తవ్వకాలు, భూ కబ్జాలపై సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులచే సర్వే నిర్వహించి, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు. ఎన్నో సంవత్సరాల కాలం నుండి భూ సమస్యలతో సతమతమవుతున్న రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ఆయన తెలిపారు.

క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

భూపతిరావుపేటలో ఘనంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

క్రీడలు సామాజిక వికాసానికి వేదిక: బొల్లా పుల్లయ్య

గ్రామీణ ప్రతిభకు ప్రోత్సాహమే లక్ష్యం: యువ నాయకుడు దానే రాజు

ఎటపాక, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి): యువత క్రీడల్లో రాణించడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు క్రమశిక్షణ పెంపొందుతుందని తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య పేర్కొన్నారు. పోలవరం జిల్లా ఎటపాక మండలం కృష్ణవరం పంచాయతీ పరిధిలోని భూపతిరావుపేట గ్రామంలో స్థానిక యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు ఎంతో దోహదపడతాయని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలను కెరీర్‌గా ఎంచుకుంటే వారి భవిష్యత్తు మరింత వెలుగొందుతుందని ఆకాంక్షించారు. అనంతరం టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. మండల యువ నాయకుడు దానే రాజు మాట్లాడుతూ క్రీడలు గెలుపోటములకు అతీతంగా స్నేహభావం, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ యువతకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు వేదిక కల్పించడమే ఈ టోర్నమెంట్ లక్ష్యమని చెప్పారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తెల్లం ముద్దరాజు, సోయం కామేష్, మడకం బాబు, సోయం ధర్మరాజు, ఉయిక లక్ష్మణరావు తదితరులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. టోర్నమెంట్ విజయవంతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న యూత్ సభ్యులు సోయం రాంప్రసాద్, తెల్లం ప్రశాంత్, ముర్రం రమేష్, మడకం రాజు తదితరులను నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన క్రీడాభిమానులు, గ్రామస్తులు కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.

లక్ష్మణసింగ్ ను పరమార్శించిన బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి

నంద్యాల ఎప్రిల్ = 9 ప్రజాజ్యోతి రిపోర్టర్ ఆత్మకూరు పట్టణంలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ముఖ్య అనుచరుడు, ఎస్ బి ఐ రిటైర్డ్ ఆఫీసర్ లక్ష్మణసింగ్ అనారోగ్యంతో ఆత్మకూరు పట్టణంలోని కిషన్ సింగ్ (బొందిలిగేరి) వీధిలోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సమాచారం తెలుసుకొని గురువారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి లక్ష్మణసింగ్ ఇంటికి వెళ్లి ఆరోగ్య సమాచారం తెలుసుకొని పరమార్శించారు. ఎండలు బాగా పెరిగాయి, ఆరోగ్యం జాగ్రత్త అని సలహా ఇచ్చి వారి కుటుంబ సభ్యులతో బైరెడ్డి మాట్లాడారు. బైరెడ్డి రాజశేఖరరెడ్డి వెంట మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్ తదితరులు ఉన్నారు.

రాజా పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులకు భాగవత గ్రంథాల వితరణ.

సూర్య పీఠం ట్రస్ట్:

గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్:: 09 గోకవరంలో సుప్రసిద్ధ విద్యా వేదిక రాజా పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులకు సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో భాగవత గ్రంథ వితరణ నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్టు ఫౌండర్ ట్రష్టి తోట సాయిబాబు మాట్లాడుతూ మానవ సమాజంలో శాంతిని, మంచిని, ధర్మాన్ని పెంపొందించడమే ప్రధాన ధ్యేయంగా భాగవత వితరణ నిర్వహిస్తున్నామన్నారు. వైదిక గ్రంథాల్లో మాటలు నిష్పక్షపాతములైన నిత్య సత్యములని వాటిని పరిశోధించి ఆచరించే వారి యొక్క జీవిత పురోగతికి అవి సర్వకాల సర్వావస్థల యందు ఉపకరిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగవత గ్రంథ దాత అక్షింతల రాజా ట్రస్టు సభ్యులు దోసపాటి సుబ్బారావు, పిల్లంగోరు పాపారావు, కొరిపిల్లి అప్పలస్వామి, నంగినీడి రాంబాబు, దేవిశెట్టి చక్కరావు తదితరులు పాల్గొన్నారు.

నల్లగుట్టపల్లి బీసీ కాలనీ గ్రామంలో వీధి కుక్కల దాడి 14 పొట్టేలు మృతి

రామాపురం ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి బీసీ కాలనీ గ్రామంలో వీధి కుక్కల దాడి భయాందోళనలకు గురిచేసింది. బుధవారం అర్ధరాత్రి సమయంలో గ్రామానికి చెందిన గంప శ్రీనివాసులు అనే రైతు గొర్రెల కొట్టంలోకి చొరబడ్డ వీధి కుక్కల గుంపు, గొర్రెలపై దాడి చేసి 14 పొట్టేళ్లను చంపేసినాయి.రైతు తెలిపిన వివరాల ప్రకారం, రాత్రి సమయంలో కుక్కలు గొర్రెలపై దాడి చేసి చంపుతున్నట్లు గమనించాడు. వెంటనే కుక్కలను తరిమివేసినా అప్పటికే 14 పొట్టెల్లు మృతి చెందాయి.ఈ ఘటనతో రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది. ఈ నిరుపేద కుటుంబానికి అప్పు చేసి పోట్టెళ్లను మేపుకుంటున్న వారికి ఒకేసారి 14 పొట్టెళ్లు చనిపోవడంతో అతని కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయారు.మృతిచెందిన పొట్టేళ్ల విలువ 2 లక్షలు రూపాయలు ఉంటుందని గ్రామస్థులు తెలిపారు.ఈ సంఘటనతో గ్రామంలో భయం నెలకొంది. వీధి కుక్కల సంచారం పెరుగుతుండటంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తూ, వెంటనే కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు. అలాగే నష్టపోయిన రైతుకు ప్రభుత్వం తగిన పరిహారం అందించాలని రైతు కుటుంబం లబోదిబోమంటున్నారు.

యర్రగుంట్లలో ఉరుసు వేడుకల సందర్భంగా వృషభరాజుల బల ప్రదర్శన హోరాహోరీ!

ఆళ్లగడ్డ ఎప్రిల్ = 9 ప్రజాజ్యోతి ప్రతినిది ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని సిరివెళ్ల మండలానికి చెందిన మేజర్ యర్రగుంట్ల గ్రామంలో హజరత్ సయ్యద్ ఖాదరి (వురఫ్) కాలేషా మస్తాన్ వలి గారి ఉరుసు సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న వృషభరాజుల బల ప్రదర్శన పోటీలు ఈరోజు గ్రామంలో హోరాహోరీగా కొనసాగుతున్నాయి. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఈ పోటీలను ఉత్సాహంగా వీక్షిస్తున్నారు.శక్తివంతమైన వృషభాలు తమ బలాన్ని ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుండగా, పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, ఉరుసు వేడుకలు భక్తి మరియు సంబరాలతో కొనసాగుతున్నాయి.పోలీసుల పర్యవేక్షణలో భద్రతా చర్యలు చేపట్టి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఏబీఎన్ ఆర్కే వ్యాఖ్యలపై వైసీపీ సమరభేరి..
ఆర్కేపై తిరగబడ్డ వైసీపీ.. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు!

నంద్యాల ఎప్రిల్ = 9 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్ మహిళల గౌరవాన్ని కించపరిచారంటూ నేతల ఆగ్రహం. రాధాకృష్ణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్. వైసీపీ నేతల హెచ్చరిక: "రాధాకృష్ణ.. ఖబడ్దార్!"ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అధినేత వేమూరి రాధాకృష్ణపై వైసీపీ నేతలు నిప్పులు చెరిగారు. 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కార్యక్రమంలో మహిళలను, వైసీపీ కార్యకర్తలను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నైతిక విలువలు వదిలేసి, సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించిన ఆర్కేతో పాటు ఏబీఎన్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పచ్చ పార్టీకి వంత పాడుతూ. జర్నలిజం ముసుగులో నీచమైన రాజకీయాలు చేస్తున్నారంటూ ఏబీఎన్ ఆర్కేపై వైసీపీ నేతలు విరుచుకుపడ్డారు. ఈ నెల 4వ తేదీన ప్రసారమైన 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' ప్రోగ్రామ్‌లో మహిళలను కించపరిచేలా, అత్యంత అసహ్యకరమైన వ్యాఖ్యలు చేశారంటూ నంద్యాల రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ ఆస్రార్ బాషాకు ఫిర్యాదు చేశారు ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మరియు పార్టీ నేతలు.జగన్ మోహన్ రెడ్డి చెబితే.. సొంత భార్యలను కూడా చెల్లెళ్లుగా భావించే వెన్నెముక లేని బ్యాచ్ అంటూ ఆర్కే చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలు కేవలం ఒక పార్టీని విమర్శించడం మాత్రమే కాదని.. మహిళా లోకాన్ని, కట్టుకున్న భార్యలను అవమానించడమేనని నేతలు మండిపడ్డారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మరియు వైసీపీ నేతలు మాట్లాడుతూ.. "రాధాకృష్ణకు అసలు సంస్కారం ఉందా? నీకు తల్లి, చెల్లి, భార్య లేరా? రాజకీయ విమర్శలు చేయాలంటే నీతిగా చేయాలి. అంతేకానీ, వైసీపీ కార్యకర్తల భార్యల గురించి అంత నీచంగా మాట్లాడతారా? జర్నలిజం పేరుతో నువ్వు చేస్తున్నది అరాచకమని ఫైర్ అయ్యారు. వెంటనే ఆర్కేపై, ఆ ఛానల్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి. మరోసారి నోరు జారితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.. ఖబడ్దార్!"అని హెచ్చరించారు. ఈ నెల 4వ తేదీన ప్రసారమైన 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' ప్రోగ్రామ్‌లో పాల్గొన్న యాంకర్, ఎడిటర్ మరియు మేనేజ్‌మెంట్ అందరినీ బాధ్యులను చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైసీపీ నేతలు పట్టుబట్టారు. మహిళలను కేవలం వస్తువులుగా చిత్రీకరిస్తూ, లింగ సమానత్వాన్ని దెబ్బతీసేలా ఆర్కే ప్రసంగాలు ఉన్నాయని వారు ఆరోపించారు. బాధ్యతాయుతమైన జర్నలిజం స్థానంలో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న ఏబీఎన్ వైఖరిపై రాష్ట్రవ్యాప్త నిరసనలకు సిద్ధమవుతున్నామని వైసీపీ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం పరిశీలకుడు పిపి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి, స్టేట్ లీగల్ సెల్ స్పోక్ పర్సన్ తిమ్మారెడ్డి,రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ శశికళ రెడ్డి,స్టేట్ లీగల్ సెల్ సెక్రటరీ శ్రీనివాసులు,జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, జిల్లా వైసిపి అధికార ప్రతినిధి అనిల్ అమృత రాజ్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, జిల్లా వైసీపీ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, జిల్లా వైసీపీ మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారు రవికుమార్, జిల్లా వైసీపీ సెక్రటరీలు శివ నాగిరెడ్డి, దేవానగర్ బాషా,జిల్లా ంఎ సెల్ అధ్యక్షులు తిరుపతయ్య, నంద్యాల అసెంబ్లీ వైసిపి లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి,సాయిరాం రెడ్డి, నంద్యాల అసెంబ్లీ ఎస్టి సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు, నంద్యాల అసెంబ్లీ దూదేకుల సంఘం మహిళా అధ్యక్షురాలు హుస్సేనమ్మ, వైసీపీ కార్యకర్తలు, వైసీపీ శ్రేణులు పెద్దయెత్తున పాల్గొన్నారు

దేవరగట్టులో ఏళ్ల నాటి కల సాకారం

మాళ మల్లేశ్వర స్వామి ఆలయానికి సిసి రోడ్డు నిర్మాణం

టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, శివ ప్రసాద్ లకు ధన్యవాదాలు తెలిపిన భక్తులు

హోళగుంద, ఏప్రిల్ 8,ప్రజా జ్యోతి న్యూస్– రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టులో వెలసిన శ్రీ మాళ మల్లేశ్వర స్వామి భక్తుల దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. ఆలూరు టిడిపి ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి,వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకు, ఆలయానికి వెళ్లే దారిలో 100 మీటర్ల సిసి రోడ్డును ఏర్పాటు చేసినట్లు టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున,ఆలయ కమిటీ చైర్మన్ వీరనాగప్ప తెలిపారు..ఎన్నో ఏళ్లుగా ఆలయానికి వెళ్లడానికి సరైన దారి లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడేవారు.వర్షాకాలంలో ఈ మార్గం గుండా వెళ్లడం నరకప్రాయంగా ఉండేది.భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి వెంటనే నిధులు కేటాయించి ఈ రోడ్డు పనులను పూర్తి చేయించారు.రోడ్డు సౌకర్యం కల్పించినందుకు స్థానిక నాయకులు మరియు భక్తులైన నాగరాజ్,మల్లి, అమ్మన్న, తిక్కయ్య తదితరులు వైకుంఠం జ్యోతి, శివప్రసాద్, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఎన్నో ఏళ్లుగా ఎవరూ పట్టించుకోని తమ సమస్యను గుర్తించి,సిసి రోడ్డు వేయించినందుకు వైకుంఠం కుటుంబానికి రుణపడి ఉంటామని అన్నారు.ఈ రోడ్డు నిర్మాణంతో మాళ మల్లేశ్వర స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు మార్గం సుగమమైందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పార్థివ దేహానికి నివాళ్లు లర్పించిన ఇరిగెల రామపుల్లారెడ్డి

ఆళ్లగడ్డ ఎప్రిల్ = 9 ప్రజాజ్యోతి ప్రతినిది చాగలమరి మండలం మూడు రాళ్ల పల్లె గ్రామానికి చెందిన జనసేన నాయకులు నారాయణ రెడ్డి గారి మాతృమూర్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆమె యొక్క పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి న ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ ఇరిగెల రామ పుల్లా రెడ్డి గారు.. తాలూకా అధికార ప్రతినిధి శ్రీ ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో చాగలమర్రి మండలం జనసేన సీనియర్ నాయకులు జున్ను ప్రసాద్ రెడ్డి గారు.. శ్రీ ఇరిగేల సుధాకర్ రెడ్డి గారు. కోరే వీరయ్య.. జనసేన ఎస్సీ సెల్ నాయకులు డాలు రత్నమయ్య తదితరులు పాల్గొన్నారు

ఆకస్మత్ కంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల ఎప్రిల్ = 9 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్ బేతంచెర్ల మండలం ఆర్. కొత్తపల్లె గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఈ సందర్భంగా సచివాలయంలో అందిస్తున్న సేవలు, ప్రజలకు అందుబాటులో ఉన్న సదుపాయాలు, రికార్డుల నిర్వహణ, ఆన్లైన్ హాజరు వివరాలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం అందించాలి

మండల పరిషత్ అధ్యక్షుడు చీర.

సురేష్ యాదవ్ ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, ఏప్రిల్ 9. పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం అందించడం వల్ల వారి మెదడు అభివృద్ధి చెందుతుందని మండల పరిషత్ అధ్యక్షులు చీర్ల. సురేష్ యాదవ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీదేవి అన్నారు. గురువారము ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పౌష్టిక ఆహార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలకు మొబైల్ ఫోన్ లోకి దూరంగా ఉంచాలని అన్నారు, భోజనం తినిపించే సమయంలో ఆటపాటలతో పాటు పక్షుల జంతువులను చూపిస్తూ వారికి కథలు చెప్పాలని అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఉండే విధంగా పిల్లలను చూసుకోవాలని అన్నారు. గర్భవతులకు సంరక్షణ పై అవగాహన కల్పించాలని అన్నారు అలాగే అంగన్వాడి కేంద్రాల్లో మాత్రమే తినాలని అన్నారు. ఆకుకూరలు, కూరగాయలతో పాటు ప్రతిరోజు మునగాకు తిన్నట్లయితే మంచి ఆరోగ్యం పొందవచ్చు అని అన్నారు. అనుభూతులకు చిన్న పిల్లల గురించి పలు రకాల మన కల్పించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుబ్బరామయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్, నాగరత్న, గుర్రమ్మ, అంగన్వాడి కార్యకర్తలు ,ఆశ వర్కర్లు ,గర్భవతులు, బాధితులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన జడ్పీటీసీ పుణ్యలక్ష్మిదేవిని పరామర్శించిన గంగుల ఇంది

ఆళ్లగడ్డ ఎప్రిల్ = 9 ప్రజాజ్యోతి ప్రతినిది ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ఉయ్యాలవాడ మండలం తెలుగు దేశం పార్టీ నేతల చేతులలో గాయపడిన ఉయ్యాలవాడ మండల జడ్పీటీసీ శ్రీమతి పుణ్యలక్ష్మి దేవి గారిని పరామర్శించిన కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి గారి ధర్మపత్ని శ్రీమతి గంగుల ఇందిరమ్మ

నెల్లిపాకలో పోషణపై అవగాహన కార్యక్రమం నిర్వహణ

గర్భిణీలు, బాలింతలకు సమతుల్య ఆహారంపై సూచనలు

ఎటపాక, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి): మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాల సందర్భంగా గురువారం నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బాలల అభివృద్ధి ప్రాజెక్టు అధికారి అరుణ ఆధ్వర్యంలో వైద్య అధికారి దుర్గా ప్రసాద్ సమగ్ర బాలల అభివృద్ధి సేవల సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు మరియు బాలింతలకు సమతుల్య ఆహారం, సరైన పోషణ, ఆరోగ్య పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. గర్భధారణ మరియు ప్రసవానంతర కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవసరమైన పోషకాహారం గురించి స్పష్టమైన సూచనలు అందించారు. చిన్నపిల్లల్లో పెరుగుతున్న జంక్ ఆహార అలవాట్ల వల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించి, పోషకాహారాన్ని ప్రోత్సహించాలని సూచించారు. అలాగే పిల్లల్లో అధిక మొబైల్ మరియు దూరదర్శన్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించి, తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో పోషణ మరియు ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు పేర్కొన్నారు.

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్ర విద్యా సదస్సును జయప్రదం చేయండి : యుటిఎఫ్

రంపచోడవరం రాష్ట్ర సదస్సుకు కరపత్రాల ఆవిష్కరణ

ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

కూనవరం, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 12న పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం లో నిర్వహించనున్న గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్ర స్థాయి విద్యా సదస్సుకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లను రేపాక ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రాజారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ కూనవరం మండల ప్రధాన కార్యదర్శి పి. కన్నారావు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ తరపున పలుమార్లు ఉన్నతాధికారులకు ప్రతినిధులు సమర్పించినప్పటికీ పూర్తి స్థాయిలో పరిష్కారం కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో గిరిజన ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యలను మరోసారి ప్రభుత్వంతో పాటు గిరిజన సంక్షేమ శాఖ దృష్టికి తీసుకెళ్లడం అత్యవసరమని పేర్కొన్నారు. రంపచోడవరంలో జరగనున్న రాష్ట్ర స్థాయి విద్యా సదస్సును విజయవంతం చేయడానికి గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యారంగ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

మాదిగల వలే వివేకం కలిగి ఉండండి !

నంద్యాల ఎప్రిల్ = 9 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస.భాస్కర్
పదవ తరగతి చదివిన మంద కృష్ణ
మాదిగలకు రిజర్వేషన్ లో వాటా సాధించి పెట్టారు
ఐఎయస్ ఐపియస్ చదివిన మీరేం సాధించారయ్యా?
అందరితో తిట్లతినడం తప్ప !
మీకు నిజంగా అంత దమ్ముంటే...
ఈ రోజు మంద కృష్ణ మాట్లాడుతున్న
కుల వ్యవస్థ నిర్మూలన కోసం మాట్లాడండి !
మీ వ్యక్తిగత కక్షలు కోసం....
ప్రభుత్వాలను తిడితే ఏమొస్తుంది
మందకృష్ణ మీలా ప్రభుత్వాలను తిట్టలేదు
లౌక్యంగా వాళ్ళ వర్గానికి కావాల్సింది సాధించారు
మందకృష్ణ వాళ్ళ జాతికోసం
అతని యవ్వనాన్ని త్యాగం చేసారు ! మీరు
మీకు సౌకర్యంగా ఉన్నంతకాలం ఉద్యోగాలు
వెలగబెట్టి ...అక్కడ చేసిన తప్పుడు పనులను
కప్పిపుచ్చుకోవడానికి ఈ రోజు మాల కులం
ముసుగులోకి దూరిన మిమ్మల్ని ఏమనాలి
మీ చదువు సూటుబూటు గెటప్ చూసి
ఈ సమాజం అంబేద్కర్ కూడా ఇంతేనేమో
అనుకునే ప్రమాదం ఉంది...
దయచేసి ఆయన పరువు తీయకండి

ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు సర్వం సిద్ధం

ప్రిన్సిపాల్ శ్యామలా దేవి

రామాపురం, ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకై ఈ నెల 12వ తేదీ (ఆదివారం) నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 12-00 గంటల వరకు జరుగుతుందని, విద్యార్థులు గంట ముందుగానే అనగా ఉదయం 9-00 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆమె సూచించారు. అభ్యర్థులు ఇప్పటికే విడుదల చేసిన హాల్ టిక్కెట్లను వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని, పరీక్షా నిబంధనలను పాటిస్తూ సకాలంలో హాజరుకావాలని కోరారు. ముఖ్యంగా, దరఖాస్తు చేసుకున్న 6వ తరగతి విద్యార్థులకు పరీక్షా విధానం మరియు ఓఎంఆర్ షీట్ నింపే విధానంపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 10వ తేదీ, శుక్రవారం ఉదయం 10-00 గంటలకు పాఠశాల ఆవరణలో ప్రత్యేక ఓరియంటేషన్ క్లాస్ నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ పాఠశాలలో నాణ్యమైన విద్యను ఆంగ్ల మాధ్యమంలో ఉచితంగా అందించడం జరుగుతుందని ప్రవేశ పరీక్షలో సాధించిన మెరిట్ మరియు రిజర్వేషన్ నిబంధనల ఆధారంగానే సీట్ల కేటాయింపు జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

సర్పంచ్ పర్యవేక్షణలో వీధి లైట్ల ఏర్పాటు

పెద్దార్కూర్ పంచాయతీ పరిధిలో గ్రామాల్లో వెలుగులు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం : సర్పంచ్ నాగమణి



కూనవరం, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి): కూనవరం మండలంలోని పెద్దార్కూర్ పంచాయతీ పరిధిలోని ఆర్కూర్, రేపాక, భగవాన్‌పురం గ్రామాల్లో సర్పంచ్ నాగమణి పర్యవేక్షణలో కొత్త వీధి లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు మెరుగైన విద్యుత్ వెలుగులతో పాటు మంచినీటి సమస్య వంటి ప్రజలకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రజా సమస్యలను ఎలా పరిష్కరించామో భవిష్యత్తులో కూడా అదే విధంగా సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడంలో ముందుంటా మని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు కుమార్, హెల్పర్ పాల్గొన్నారు.

పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లలను ఎన్.ఆర్.సీ కేంద్రాలకు తరలించాలి : వి. గాంధీబాబు

కోతులగుట్ట ప్రభుత్వ ఆసుపత్రి ఎన్.ఆర్.సీ, ఎస్.ఎన్.సీ.యూ పరిశీలన

మలేరియా బాధిత చిన్నారికి మెరుగైన వైద్యం కోసం సహకారం హామీ

కూనవరం, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి): పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి ఎన్.ఆర్.సీ కేంద్రాలకు తరలించాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు వి. గాంధీబాబు సూచించారు. గురువారం ఆయన కూనవరం మండలం కోతులగుట్ట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడి ఎన్.ఆర్.సీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లలను అంగన్వాడీ కార్యకర్తలు తమ పరిధిలో గుర్తించి కోతులగుట్ట ఎన్.ఆర్.సీ కేంద్రానికి పంపించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి, సూపర్వైజర్లకు సూచించారు. ఈ కేంద్రంలో చిన్నారులకు మెరుగైన వైద్యం తో పాటు పౌష్టికాహారం అందుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆసుపత్రిలోని ఎస్.ఎన్.సీ.యూ చిన్నారుల విభాగాన్ని కూడా పరిశీలించి అక్కడ అందుతున్న వైద్య సేవలపై సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబును అడిగి తెలుసుకున్నారు. అలాగే వరరామచంద్ర పురం మండలం రామాపురం గ్రామానికి చెందిన మలేరియా బాధిత చిన్నారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు విశాఖపట్నానికి తరలించాలని సూచిస్తూ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ తరపున సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు, ఎస్.ఎన్.సీ.యూ వైద్యురాలు డా. ప్రజ్వల, ఐసీడీఎస్ సీడీపీఓ విమల, హెడ్ నర్స్ బి. బొజ్జి, ఎన్.ఆర్.సీ కౌన్సిలర్ కె. రమేష్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు రాజమణి, రాజేశ్వరి, భువనేశ్వరి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చింతూరు గిరిజనేతర నిర్వాసితుల పునరావాసం పై గ్రామసభలో సమీక్ష నిర్వహించిన అడ్మినిస్ట్రేటర్ అభిషేక్

చింతూరు ఏప్రిల్ 9 ప్రజాజ్యోతి చింతూరు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పోలవరం అడ్మినిస్ట్రేటర్ అధికారి అభిషేక్ పునరావాసానికి సంబంధించిన ముఖ్య విషయాలను వివరించారు. తాడ్వాయి సమీపంలో చింతూరు గ్రామస్తులు పరిశీలించిన భూములు 3వ బ్లాక్ -- హైవేకు ఆనుకుని ఉన్న భూమి 12వ బ్లాక్ -- హైవే నుండి కొద్దిగా లోపల ఉన్న రెండవ భూమి ఎంచుకోగా 12వ బ్లాక్‌లో మొదటి ప్రాధాన్యతగా 500 ప్లాట్లు సిద్ధంగా ఉన్నాయి అని మొత్తం 750 మంది లబ్ధిదారుల్లో, మొదటి విడతగా ముందుగా వచ్చే 500 మందికి ఈ ప్లాట్లు కేటాయించబడతాయి అని మొదటి ప్రాధాన్యతగా ఈ 500 మంది తమ ఇళ్లు స్వయంగా నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నవారికి మాత్రమే స్థలం ఇవ్వబడుతుంది అని తెలియజేశారు. మొదటి ప్రాధాన్యత గా 500 మంది కి ఫ్లాట్స్ తో పాటుగా డ్రాఫ్ట్ అవార్డు చేసి ఫైనల్ అవార్డు పాస్ అయిన తరువాత, 2013 భూసేకరణ చట్టం ప్రకారం

ఆర్ ఆర్ ప్యాకేజీ: ?6,36,000

ఇళ్ల నిర్మాణానికి అదనపు ప్యాకేజీ: ?3,54,000

ఈ మొత్తాలు పట్టా ఇచ్చి ఒక నెలలోపు విడుదల చేయబడతాయి అని తెలిపారు. తమ ఇళ్లు తామే నిర్మించుకోవాలనుకునే వారు ముందుగా దరఖాస్తు చేస్తే, వారికి ప్రాధాన్యతతో స్థలం మరియు డబ్బు త్వరగా అందుతుంది అని తెలిపారు. వన్ టైం సెటిల్మెంట్ (ఓ టి ఎస్) ఎంచుకునే వారికి కూడా ఇంటి స్థలం నిర్మాణ ప్యాకేజీ ం ఆర్ ఆర్ ప్యాకేజీ ఫైనల్ లిస్ట్ విడుదలైన ఒక నెలలోపు మొత్తం డబ్బు నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది అన్నారు. మిగిలిన వారికి ఇవ్వమని కాకుండా మిగిలిన వారు కూడా అపోహలకు గురికావద్దని అందరి భూమి ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం సిద్ధం చేసి ఉన్న ప్లాట్ లను మొదటి ప్రాధాన్యత గా ఇవ్వడం జరుగుతుందని మిగతా వారికి కూడా రావాల్సిన ప్యాకేజీ అందుతుందని అది మా బాధ్యత అని తెలిపారు. 3 బ్లాక్ పై ప్లాట్ లు సిద్ధం చేయలేదని సిద్ధం చేసిన తరువాత మొదటి ప్రాధాన్యత అనంతరం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అపోహలు, వదంతులను నమ్మకుండా లబ్ధిదారులు తమకు అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని అధికారులు సూచించారు. 12వ బ్లాక్ నంబర్‌లో తాడ్వాయి లో ముందుగా 'ఇల్లు స్వయంగా నిర్మించుకుంటాం' అనే ఆప్షన్‌ను ఎంచుకున్న వారు అంటే గతంలో సమ్మతి పత్రాలు ఇచ్చిన వారు 350 మందికి పైగా ఉన్నారని తెలిపి. అదే విధంగా, మిగిలిన వారిలో కూడా ఎవరికైనా స్వయంగా ఇల్లు నిర్మించుకోవాలనే ఆసక్తి ఉంటే, వారికి మొదటి ప్రాధాన్యత వారికి ఇస్తామని మీ విల్లింగ్ పై అభిప్రాయం చెప్పాలని అధికారులు తెలిపారు.

అంగన్వాడి సేవలపై రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడి తనిఖీ

మేడువాయి కేంద్రం, కేజీబీవీ, లక్ష్మీదేవిపేట పాఠశాలల సందర్శన

సేవల నాణ్యతపై సంతృప్తి -- మరింత శ్రద్ధ అవసరమని సూచనలు

ఎటపాక, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు వి. గాంధీ బాబు ఎటపాక మండలం లోని మేడువాయి అంగన్వాడి కేంద్రం, కేజీబీవీ ఎటపాక, లక్ష్మీదేవి పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం లోని ప్రీ-స్కూల్ కార్యకలాపాలు, చిన్నారుల హాజరు, పోషకాహార మెనూ అమలు విధానం, గ్రోత్ మానిటరింగ్ ప్రక్రియలను సమగ్రంగా పరిశీలించారు. కేంద్రం లో నిర్వహిస్తున్న రికార్డులను సవివరంగా పరిశీలించి, అందిస్తున్న సేవల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం మరింత శ్రద్ధ తీసుకోవాలని, పోషకాహార కార్యక్రమాలను క్రమబద్ధంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సీడీపీఓ అరుణ, ఎంఈఓ సరియం రాజులు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సమస్యపై ముందస్తు జాగ్రత్తలు అవసరం... ప్రత్యేక అధికారి ఇమ్రాన్ భాష

పంచాయతీ కార్యదర్శులకు

తగు సూచనలు ఇస్తున్న ప్రత్యేక అధికారి ఇమ్రాన్ భాష.....

చాగలమర్రి ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి న్యూస్) ; ప్రస్తుత వేసవికాలం పరిస్థితులకు అనుగుణంగా నీటి భద్రతా చర్యలు చేపట్టాలని మండల నీటి భద్రత ప్రత్యేక అధికారి ఇమ్రాన్ భాష అన్నారు. గురువారం జలదార కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ , వి బి జి రామ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ భాష మాట్లాడుతూ వేసవికాలంలో నీటి తాపం లేకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా నీటి వినియోగం ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. నీటి భద్రత జలధార కార్యక్రమంలో చేపట్టవలసిన కార్యక్రమాలను గురించి చర్చించడమైనది. ఈ సమావేశానికి నూతన తహసిల్దార్ ఫణీంద్ర, డిప్యూటీ తాసిల్దార్ విజయకుమార్, ఏవో రాజేంద్రప్రసాద్, సచివాలయ సిబ్బంది, వి బి జి రామ్ సిబ్బంది పాల్గొన్నారు.

పాతపట్నంలో జనగణన శిక్షణ తరగతులు ప్రారంభం.

ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాత పట్నం జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా మొదటి దశ శిక్షణ తరగతులు ఈ రోజు పాతపట్నంలోని గవర్నమెంట్ మోడల్ డిగ్రీ కళాశాలలో ప్రారంభమయ్యాయి. మొదటి బ్యాచ్‌కు సంబంధించిన ఈ శిక్షణ కార్యక్రమం మూడు రోజుల పాటు కొనసాగనుంది. ఈ శిక్షణకు ఛార్జ్ ఆఫీసర్‌గా తహసిల్దార్ హెచ్.వి. రమణమూర్తి వ్యవహరించగా, అదనపు ఛార్జ్ ఆఫీసర్‌గా ఎంపీడీఓ ఎన్. ప్రసాదరావు పాల్గొన్నారు. ఉప తహసిల్దార్ బి. వెంకటరమణ, టెక్నికల్ అసిస్టెంట్‌గా ఏఎస్ఓ పి. బాలరాజు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 40 మంది ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లు పాల్గొని శిక్షణ పొందుతున్నారు. ఫీల్డ్ ట్రైనర్లుగా డిగ్రీ లెక్చరర్లు టి. రమేష్ మరియు కామేష్ పాల్గొని జనగణన ప్రక్రియ, గణాంక సేకరణ పద్ధతులు, డేటా నమోదు విధానాలపై వివరంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, జనగణన దేశ అభివృద్ధికి కీలకమైన ప్రక్రియ అని, ఖచ్చితమైన సమాచార సేకరణ ద్వారా ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. ప్రతి ఎన్యుమరేటర్ తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. శిక్షణలో భాగంగా ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, సాంకేతిక వినియోగం తదితర అంశాలపై ప్రత్యేకంగా మార్గదర్శకాలు అందిస్తున్నారు.

కాలభైరవ స్వామికి కాళికామాత అమ్మవారికి విశేష పూజలు

ఆళ్లగడ్డ ఎప్రిల్ = 9 ప్రజాజ్యోతి ప్రతినిది నేడు(శుక్రవారం) బహుళ అష్టమి సందర్భంగా చిన్న కందుకూరు గ్రామంలో వెలసిన కాలభైరవ స్వామికి, కాళికామాత అమ్మవారికి ఉదయం నుండి భక్తుల చేత అభిషేకాలు మరియు విశేష పూలలంకరణ జరుగును వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు మరియు అన్నప్రసాద వితరణ కలదు స్వామి సన్నిధిలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు శ్రీరామ దండు (పుల్లయ్య)భజన సంఘం వారిచే భజన జరుగునుఅందరికీ ఇది మా యొక్క ఆహ్వానము చిన్న కందుకూరు గ్రామ ప్రజలు మరియు దేవాలయ నిర్వహణ కమిటీ సభ్యులు

పోషణ పక్వాడ కార్యక్రమాలు ప్రారంభం..

పౌష్టికాహారం, టీకాల గురించి

వివరిస్తున్న డాక్టర్ ప్రత్యూష .....

చాగలమర్రి , ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి న్యూస్) ; మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాలు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో గురువారం ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రత్యూష , ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సుశీల ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రవేట్ మేటర్నిటీ ఆస్పత్రిలో కూడా పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ , సిడిపిఓ నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ చిన్నపిల్లలకు మొబైల్ దూరంగా ఉంచాలన్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నుండి ఆహారం తెచ్చి పిల్లలకు ఇవ్వరాదని, ఇంటిలో సహజంగా చేసిన ఆహారాన్ని మాత్రమే ఇవాళ అన్నారు. చిప్స్, కురుకురే వంటి జంక్ ఫుడ్స్ కు బదులుగా శనగలు, పప్పులు, పల్లీలు, చిరుధాన్యాలతో తయారైన పాప్ కార్న్, పండ్లు ఆరోగ్యకరమైన స్నాక్స్ ను వినియోగించాలని సూచించారు. పౌష్టికాహారంతో పాటు సరైన సమయానికి టీకాలను వైద్య సిబ్బంది చే వేయించాలని సూచించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ పౌష్టికాహార తయారీ పోటీలను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలని తెలిపారు. చిన్నపిల్లల మానసిక, శారీరక పరిపక్వత కోసం బొమ్మల తయారీ తదితర పోటీలను నిర్వహించాలన్నారు. హానికరా అలవాట్లు మార్చుకోవాలని ఆమె సూచించారు. చక్కెరకు దూరంగా ఉంచాలని జ్ఞాపక శక్తి ఆలోచన వికాసం చిన్నపిల్లలకు దెబ్బతింటాయన్నారు. చిన్నపిల్లలకు మొబైల్ ఇవ్వడం ద్వారా కంటి చూపు, మెదడు అభివృద్ధిపై చెడు ప్రభావం చూపుతుందన్నారు. ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఇవ్వాలన్నారు. దీంతో రోగ నిరోధక శక్తి పెరిగి మెదడు అభివృద్ధి చెందుతుందన్నారు. చిన్నపిల్లలను ఇంట్లో బయట ఆడుకునేందుకు వీలు కల్పించాలన్నారు. శారీరక నైపుణ్యాలు మెరుగవుతాయని తెలిపారు. ఎక్కువ సమయం చిన్న పిల్లలతో గడపాలని ఇందువల్ల వారి అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కేంద్రాల పరిధిలోని గర్భవతులు, కిషోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు

తహసిల్దారును ఆహ్వానించిన రెవెన్యూ సిబ్బంది..

అభినందనలు తెలుపుతున్న

రెవెన్యూ సిబ్బంది

చాగలమర్రి , ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి న్యూస్) ; అమరావతి నుండి రెవెన్యూ కమిషనరేట్ లో విధులు నిర్వహిస్తూ చాగలమర్రి నూతన తహసీల్దారుగా విధుల్లో చేరిన ఫణీంద్రుడు ను తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది గురువారం ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్, మండల సర్వేయర్ దేవరాజ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్తార్, జూనియర్ అసిస్టెంట్ మౌనిక, సీనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

ఈనెల 22 నుంచి జరిగే మహాభారత యజ్ఞాన్ని జయప్రదం చేయాలి

మహాభారత కమిటీ సభ్యులు

రామాపురం ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా రామాపురం మండలం లో ఈనెల 22వ తేదీ నుంచి 15 రోజులపాటు జరిగే మహాభారత యజ్ఞాన్ని జయప్రదం చేయాలని మహాభారత కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన రామాపురంలో హరిహరాలయంలో మహాభారత నిర్వహణపై కమిటీ మెంబర్లు సమావేశం ఏర్పాటు చేసి మహాభారత యజ్ఞం జయప్రదం చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు. 2002 వ సంవత్సరం నుంచి కరోనా ఏర్పడిన రెండు మూడు సంవత్సరాలు మినహా ప్రతి ఏడాది మహాభారత యజ్ఞాన్ని జరుగుతున్న దృశ్య ఈ ఏడాది కూడా మహాభారత యజ్ఞాన్ని జయప్రదం చేయాలంటూ కమిటీ మెంబర్లు నిర్ణయం తీసుకున్నారు. గతంలో కొందరు కమిటీ మెంబర్లు చనిపోయిన దృశ్య వారి స్థానంలో మరి కొంతమందిని ఏర్పాటు చేసి విజయవంతం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మహాభారత యజ్ఞాన్ని 15 రోజులపాటు హరికథ రూపంలో తిరుపతికి చెందిన శారద అనే కళాకారుని భక్తులకు వివరించనన్నారు. అలాగే రాత్రుల సమయాల్లో మహాభారత నాటకాన్ని పౌరాణిక ఘట్టాలతో వేషాల రూపంలో చెప్పనున్నారు. ఈ మహాభారతానికి చుట్టుపక్కల గ్రామస్తులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా విశేష సంఖ్యలో పాల్గొంటారు. వచ్చిన వారికి ఉచిత అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి మాజీ సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విశ్వనాథరెడ్డి సూర్యనారాయణ రెడ్డి మాజీ సర్పంచ్ ఆంజనేయులు ఎం రెడ్డప్ప రెడ్డి సానపరెడ్డి సుబ్బారెడ్డి ఎం జయరాంరెడ్డి దామోదర నాయుడు ఎంఎల్ వెంకట్రాంరెడ్డి ప్రసాదరెడ్డి ధర్మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆంజనేయులు రామచంద్రారెడ్డి పూజారి నారాయణ యోగాంజనే యారెడ్డి గంప సుబ్బరాయుడు కంకర మిషన్ హరి. భవనం వెంకట్రాంరెడ్డి మాజీ సర్పంచ్ వెంకటేశు నాగబసిరెడ్డి ఆదేన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీఎన్ రాధాకృష్ణపై చట్టపరమైన చర్యలు తీసికోవాలి

-ఇంచార్జి ముద్రగడ గిరిబాబు

--ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మికాంతంకు వినతిపత్రం

--వైసీపీ నాయకుల భార్యలపై చేసిన వ్యాఖ్యలపై మండిపాటు

కాకినాడ జిల్లా ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) వైసిపి నాయకుల భార్యల పట్ల ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అధినేత వేమూరి రాధాకృష్ణ సభ్య సమాజం తలదించుకునేలా అసభ్యకర వ్యాఖ్యలు చేయడం తగదని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరి బాబు అన్నారు.వైసిపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మికాంతంకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల భార్యలపై ఏబీఎన్ రాధాకృష్ణ తన ఛానెల్లో తొలి పలుకు కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఇటువంటి వ్యాఖ్యలు బాధ్యతాయుతమైన జర్నలిజంలో ఉన్న ఎవరూ ఈ తరహా వ్యాఖ్యలు చేయలేదని తెలిపారు.జగన్మోహన్రెడ్డి ప్రతిపాదించిన మావిగన్ పై ప్రజలలో విస్తృత ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా ఈ తరహా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు.మా అధినేత వైయస్ జగన్మోహన్రెడ్డి పిలుపుమేరకు ఎటువంటి పోరాటానికైనా తామంతా సిద్ధంగా ఉంటామని మీడియాకి తెలిపారు.ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి జమీలు,ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాల కన్వీనర్లు రామిశెట్టి నాని,గొల్లపల్లి సురేష్, జడ్పిటిసి బెహరా రాజ రాజేశ్వరి దొరబాబు,రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి అడపా సోమేశ్,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడాల వెంకటరత్నం,వైస్ ఎంపీపీ బంకు శ్రీను,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కాశీ విశ్వనాథ్,నియోజకవర్గ యూత్ విభాగ అధ్యక్షులు సకురు గుర్రాజు,ఎంపీటీసీలు పిల్లా కొండలరావు దాడిశెట్టి చక్రధర్,నాయకులు నరాల శ్రీను, మిరియాల పద్మావతి,నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు గొంతిరెడ్డి సతీష్,ఏలేశ్వరం మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బులిపే దేవి, పెయ్యల రాజా పినిశెట్టి ప్రకాష్, సేరు కృష్ణ, కట్టమూరి కొండబాబు, మేడిబోయిన చంద్రశేఖర్, జువ్వల సుజాత బాబులు, ఒమ్మి రమణ, రత్నం కోటి,లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఎ పి మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 12 న.

ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. స్థానిక పీఎం శ్రీ ఏపీ మోడల్ స్కూల్ పాతపట్నం లో 2026-27 విద్యా సంవత్సరమునకు 6 వ తరగతి లో అడ్మిషన్లు పొందడానికి 100 సీట్ల కు 226 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారికి ఏప్రిల్ 12 ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించ డానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ కె వి రత్నకుమారి తెలియజేశారు. పొందుపరచారని, విద్యార్థులు తమ కాండిడేట్ ఐడి, మరియు పుట్టిన తేదీ ఆధారంగా ద్వారా డౌన్లోడ్ చేసుకుని ఉదయం 8.30 గంటలకు పరీక్షకు హాజరు కావాలని సందేహాలు నివృత్తి కొరకు ను 8919820148 సంప్రదించాలని సూచించారు..

నూతన వదువరులను ఆశీర్వదించిన గంగుల ప్రభాకర్ రెడ్డి ధర్మపత్నిగంగుల ఇందిరమ్మ



ఆళ్లగడ్డ ఎప్రిల్ = 9 ప్రజాజ్యోతి ప్రతినిది ఆళ్లగడ్డ పట్టణంలోని రేవనూరు దర్గా నందు గంగుల కుటుంబ వీరాభిమాని ఉదయ్ కిరణ్ వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి గారి ధర్మపత్ని శ్రీమతి గంగుల ఇందిరమ్మ

మృతుడికి ఘననివాళి అర్పించిన భూమా జగత్ విఖ్యత్ రెడ్డి

ఆళ్లగడ్డ ఎప్రిల్ = 9 ప్రజాజ్యోతి ప్రతినిది ఆళ్లగడ్డ మండలం గోపులాపురం గ్రామానికి చెందిన భూమా కుటుంబ అభిమాని గత రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అక్కడికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించారు..

నూతనజిల్లా జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి!..

13న ఏ.పీ.యూ.డబ్ల్యూ.జె,జిల్లా తొలి మహాసభ!..

ఏ.పి.యు.డబ్ల్యు.జె.సభ్యులు ఆహ్వాన కమిటీ!..

వి.ఆర్.పురం,ఏప్రిల్9(ప్రజాజ్యోతి ప్రతినిధి)జర్నలిస్టులహక్కుల పరిరక్షణ,సంక్షేమం,ఐక్యతకు నాందిపలికే విధంగా ఏపీయూడబ్ల్యూజె. (ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్) పోలవరం(రంపచోడవరం) జిల్లా తొలిసమావేశం ఈనెల13వ తేదీన సోమవారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లుపూర్తి చేసినట్లు ఆహ్వాన కమిటీ సభ్యులుతెలిపారు.రంపచోడవరం మెయిన్ రోడ్లోని అర్కరిసార్ట్ ఈ కీలక సమావేశానికి వేదిక కానుంది.జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీయూడబ్ల్యూజే సభ్యులతో పాటు అన్నీ మండలాల జర్నలిస్టులు,ఫ్రీలాన్స్ రిపోర్టర్లు, మీడియాప్రతినిధులు ఈ సమావేశానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. మీడియారంగంలో! ఎదురవుతున్న సవాళ్లు,జర్నలిస్టులసమస్యలు, భద్రత,వృత్తి గౌరవం,సంక్షేమ పథకాల అమలువంటి అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు.ప్రస్తుతం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలుసమస్యలకు సంఘటిత శక్తిద్వారానే పరిష్కారం సాధ్యమని,అందుకోసం అందరూ ఒకేగొడుగు కిందఐక్యంగా నిలబడాల్సినఅవసరం ఉందని ఆహ్వాన కమిటీ సభ్యులు స్పష్టం చేశారు.ఈసమావేశం ద్వారా జిల్లాలో ఏపీయూడబ్ల్యూజే బలోపేతానికి పునాది పడుతుందని, భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కులసాధనకు మరింత బలంగాపోరాటం చేయడానికి ఇది దారితీస్తుందని పేర్కొన్నారు. ప్రతీమండలం నుండి జర్నలిస్టులు సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ

సందర్భంగా కొత్త సభ్యత్వనమోదు,సంఘ నిర్మాణంపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని సమాచారం.జర్నలిస్టుల సంక్షేమమే ఏపీయూడబ్ల్యూజే ప్రధాన ధ్యేయమని,జర్నలిస్టుల ఐక్యతే వారి బలంమని ఆహ్వాన కమిటీ నొక్కిచెప్పింది.“ఒక్కటైతే బలం,ఐక్యంగా ఉంటే సాధ్యంఅన్నదే మాలక్ష్యంమని కమిటీ పేర్కొంది.జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి.

గ్రామాలకు ప్రత్యేక అధికారులు నియామకం

హాలహర్వి ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి న్యూస్:- హాలహర్వి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించి నట్లు ఎంపీడీవో వరలక్ష్మి తెలిపారు.బాపురం, కామినహాల్,మెదేహాల్ కు తాహాశీల్దార్ బి. లక్ష్మీనారాయణ. బెవినహాల్, కొక్కరచేడు, మల్లికార్జునపల్లి,టి.సాకిబండ కు ఎంఈఓ - 2 కె.శ్రీనివాసరెడ్డి.బిలేహాల్, హాలహర్వి, నిట్రవట్టి, విరుపాపురం కు డిప్యూటీ ఎంపీడీవో పి. రామాంజనేయులు.చింతకుంట, గూళ్యం,హార్థగెరి, సిద్దాపురానికి ఎంపీడీవో వరలక్ష్మి ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు.

అధికారుల సహకారం మరువలేనిది.. మాజీ సర్పంచులు.!

నంద్యాల ఎప్రిల్ = 9 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్ నంద్యాల మండల పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రజలు మరియు గ్రామ పెద్దల సహకారం మరువలేనిదని అందువల్ల ఎటువంటి ఇబ్బందులు పడకుండా గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేశామని మాజీ సర్పంచులు పోలూరు ప్రతాప్, ఓబులేసులు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు సాయంకాలం మాజీ సర్పంచులకు ఎంపీడీవో సుగుణ శ్రీ, ఈ ఓ ఆర్ డి శివ నాగజ్యోతి, నంద్యాల అర్బన్ ఎమ్మార్వో శ్రీనివాసులు రూరల్ ఎమ్మార్వో శ్రీ వాణిలు సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పెన్షన్స్, సీసీ రోడ్స్, త్రాగునీరు సమస్యలు అలాగే పారిశుద్ధ్యం విద్యుత్తు సమస్యలు తలెత్త కుండా ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులు చేసిఆయా గ్రామాల ప్రజల మన్ననలు పొందారని వారన్నారు. ముఖ్యంగా అభివృద్ధి పనుల విషయంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు అలాగే స్థలాలు పొలాల విషయంలో తగాదాలు ఉంటే తమ దృష్టికి తెచ్చి సమస్యలు పరిష్కారంచు కోవడం జరిగిందని వారు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో ఏవో గణేష్ బాబు, ఏఎస్ఓ షాన్ సయ్యద్,

సేవకు సాటి లేదు మానవత్వానికి మరణం లేదు

ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు అనంత ప్రజలకు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి శుభాకాంక్షలు - ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పామిడి సాకే ఓబులేసు ఈ సందర్భంగా అనంతపురం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాల వేసి,నివాళులు అర్పిస్తూ, ఆయన సేవలను కొనియాడుతూ, ఆయనను ఘనపరుస్తూ, కీర్తిస్తూ ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పామిడి సాకే ఓబులేసు మాట్లాడుతూ 1969లో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్పెయిన్ నుంచి అనంతపురానికి వచ్చినప్పుడు, కేవలం రాళ్లూ రప్పల భూమి. కానీ, ఆయన కళ్ళకు అక్కడ కరువు కనిపించలేదు, కన్నీరు తుడువాల్సిన లక్షలాది ముఖాలు కనిపించాయి. లి”పేదల కోసం.. పేదలతో కలిసి..” అనే నినాదంతో ఆయన ప్రారంభించిన ప్రయాణమే ‘రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్’. ఆయన సతీమణి అన్నె ఫెర్రర్, కుమారుడు మాంచో ఫెర్రర్ ఈ వారసత్వాన్ని ప్రాణప్రదంగా కాపాడుకుంటూ వస్తున్నారు. అనంతపురం ఎర్రటి నేలలో అక్షర జ్ఞానం మొలకెత్తాలన్నా, ఆకలి తీర్చే అన్నం దొరకాలన్నా, ప్రాణం నిలిపే వైద్యం అందాలన్నా.. మా ప్రాంత వాసులకు మొదట గుర్తొచ్చే పేరు ‘ఆర్డీటీ’. అక్షరాలా ఇది ఒక స్వచ్ఛంద సంస్థ మాత్రమే కాదు, ఇక్కడి వెనుకబడిన వర్గాల గుండెచప్పుడు. ఇటీవలి కాలంలో ఎదురైన సాంకేతిక అడ్డంకులను అధిగమించి, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఆయా కుల సంఘాలు,ప్రజా సంఘాలు, ఆయా రాజకీయ పార్టీల పోరాటాల వలన మళ్ళీ పూర్తిస్థాయిలో సేవాపథంలోకి

రావడం శుభపరిణామమన్నారు.అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా విద్యా, వైద్యం, మరియు పేదల అభ్యున్నతికి సేవలు అందించిన ఆయన అనంత ఆశాజ్యోతి గా ప్రజలచే కొనియాడ బడ్డాడు అన్నారు.ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవలు ముఖ్యంగా నిరుపేదలకు, బాధితులకు ఆయన అందించిన సహాయం చిరస్మరణీయమని ఆయనను ఒక మహనీయుడిగా ఆపద్బాంధవుడిగా ఇక్కడ ప్రజలమైన మేము భావిస్తామన్నారు.

గర్భిణీలకు అన్నదానం చేయడం దేవుడి ఇచ్చిన గొప్ప వరంగా భావిస్తున్నా - పరిగి వేణుగోపాల్ రావు

-తన కూతురు పేరుతో సేవా యజ్ఞం... గర్భిణీలకు అన్నదానం

పరిగి: ప్రజా జ్యోతి న్యూస్: ఏప్రిల్ 09: శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి: పరిగి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు నిర్వహించిన ఉచిత హెల్త్ చెకప్ కార్యక్రమం గురువారం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా దివ్య ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత హైకోర్టు అడ్వకేట్,బీజేపీ నాయకులు పరిగి వేణుగోపాల్ రావు 110 మంది గర్భిణీ స్త్రీలు ఇతరులు 20 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్వయంగా భోజనం వడ్డించడం అందరిని ఆకట్టుకుంది 2018 సంవత్సరం నుండి తన కూతురు దివ్య పేరుతో దివ్య ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా పరిగివేణుగోపాల్ రావు మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమం నిర్వహించడం నాకు దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నాను భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ల బృందం దివ్య చారిటబుల్ దివ్య ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు

పోలవరంప్రాజెక్టు పూర్తి కావస్తుంది!!..

నిర్వాసితులు ఏంపాపం చేశారు?..

వి.ఆర్.పురం,ఏప్రిల్9(ప్రజాజ్యోతి ప్రతినిధి)పోలవరం ప్రాజెక్టు పూర్తి కావస్తుంది నిర్వాసితులు ఏంపాపం చేశారు?రోజుకో కారణం చూపుతున్నారని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం.వి.ఆర్.పురం,మండల నిర్వాసితులపక్షాన తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, ఆధ్వర్యంలో విజయవాడ ఆర్డఆర్ కమిషనర్ ప్రశాంతి, కలిసిరామవరం 104,వి.ఆర్.పురం,బి.సి కాలనీ209,ఇళ్లను పేపరునోటిఫికే షన్ ఇవ్వాలని వినతి పత్రము ఇవ్వడం జరిగిందని తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,ఈ సందర్భంగా వివరించారు. ఆర్డఆర్ కమిషనర్ ప్రశాంతి, పరిశీలించి వెంటనే పేపర్ నోటిఫికేషన్ విడుదల చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్యప్రకాష్ రావు,బూత్ కన్వీనర్ శీలం కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు బింగి విష్ణు మూర్తి, కృపారావు,బొడ్డు శంకర్,కోట్ల శ్రీనివాస్, తదితరులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

కేఎస్ఎం ప్లాజాలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక.

ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం మండల కేంద్రంలోని కేఎస్ఎం ప్లాజాలో ఈరోజు నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో వినియోగదారుల నుంచి మొత్తం 43 అర్జీలు స్వీకరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాతపట్నం మండలం నుండి 39, మెలియాపుట్టి మండలం నుండి 3, జలుమూరు మండలం నుండి 1 అర్జీలు అందాయి. వినియోగదారులు ముఖ్యంగా లో వోల్టేజ్ సమస్యలు, గోల్డ్‌స్మిత్ సబ్సిడీ, సలూన్ షాప్ సబ్సిడీ, అలాగే విద్యుత్ లైన్ షిఫ్టింగ్ వంటి సమస్యలపై అర్జీలు సమర్పించారు.ఈ వేదికకు చైర్‌పర్సన్‌గా డాక్టర్ బి. సత్యనారాయణ పాల్గొన్నారు. సభ్యులు ఎస్. సుబ్బారావు, విజయ చాముండి, మురళీకృష్ణ హాజరై వినియోగదారుల సమస్యలను స్వీకరించి పరిష్కారానికి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎఫ్‌సీఆర్‌ఏ సాధనలో ప్రజా ఉద్యమాల పాత్ర సాటిలేనిది

-- ప్రజా ఉద్యమ నేత సాకే గోవింద్

సేవకు సాటి లేదు ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు మానవత్వానికి మరణం లేదు" ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా అనంతపురం ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా ఉద్యమ నేత, ఏకలవ్య ఎరుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు సాకే గోవింద్ ఘన నివాళులు అర్పించారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం ఆర్ డి టి స్కూల్ నందు ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:

1969లో స్పెయిన్ నుండి అనంతపురానికి వచ్చిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్‌కు ఈ నేలలో కరువు మాత్రమే కనిపించలేదు కన్నీరు తుడవాల్సిన లక్షలాది పేదల ముఖాలు కనిపించాయి. "పేదల కోసం -- పేదలతో కలిసి" అనే మహోన్నత లక్ష్యంతో ఆయన ప్రారంభించిన ప్రయాణమే రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అని పేర్కొన్నారు. ఆయన సతీమణి అన్నె ఫెర్రర్, కుమారుడు మాంచో ఫెర్రర్ ఈ సేవా వారసత్వాన్ని సమర్థంగా కొనసాగిస్తున్నారని కొనియాడారు. అనంతపురం ఎర్ర నేలలో అక్షరజ్ఞానం పంచిన సంస్థ, ఆకలి తీర్చిన సేవా శక్తి, వైద్యాన్ని అందించిన ఆపద్బాంధవ సంస్థగా ఆర్డీటీ నిలిచిందన్నారు.

ఇటీవలి కాలంలో ఎదురైన సాంకేతిక అడ్డంకులను అధిగమించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల సమిష్టి పోరాటాల ఫలితంగా మళ్లీ పూర్తిస్థాయిలో సేవా పథంలోకి రావడం శుభపరిణామమ న్నారు. అనంతపురం జిల్లాలో విద్య, వైద్యం, పేదల అభ్యున్నతికి ఆయన చేసిన సేవల వల్ల ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ "అనంత ఆశాజ్యోతి"గా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు. నిరుపేదలకు, బాధితులకు అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయనను ప్రజలు మహనీయుడిగా ఆపద్బాంధవుడిగా భావిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, చంద్రయ్య, జక్కలచెరువు గ్రామ ప్రజలు, సీబీటీలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో విస్తృతంగా పర్యటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం

ఎమ్మిగనూరు ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాయీ బ్రాహ్మణుల సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం తెలిపారు. సెలూన్ దుకాణాలకు ఇంతకుముందు అమలులో ఉన్న 150 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను 200 యూనిట్లకు పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి సూచనల మేరకు ఈ పథకం అమలుపై ప్రత్యేకంగా పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. గురువారం ఆయన ఉమ్మడి కర్నూలు జిల్లా రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయ్‌కుమార్ తో కలిసి ఎమ్మిగనూరు పట్టణంలో విస్తృతంగా పర్యటించి పలు సెలూన్ షాపులను సందర్శించా రు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలు తీరును పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడిందని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తూ ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కచ్చితంగా అమలు చేస్తున్నఘనత కూటమి ప్రభుత్వాని దేనని పేర్కొన్నారు. ఈ పథకాల అమలుపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. 2026--27 బడ్జెట్‌లో బీసీల సంక్షేమా నికి అధిక ప్రాధాన్యత నిస్తూ నిధులు కేటాయించారని, గత బడ్జెట్‌తో పోలిస్తే నిధుల శాతం పెరగడం ఆనందదాయ కమ న్నారు. దీనిని తట్టుకోలేక కొంతమంది ప్రతిపక్ష నాయకు

లు అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. నాయీ బ్రాహ్మణుల సెలూన్ దుకాణాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కల్పించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా హర్షం వ్యక్తమవు తోందన్నారు. అదేవిధంగా దేవాలయాల పాలక మండళ్లలో నాయీ బ్రాహ్మణులకు అవకాశం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. దేవాలయాల్లో సేవలందిస్తున్న నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేల వేతనం అందజేస్తున్నామని అన్నారు. అదనంగా "ఆదరణ 3" పథకం కింద ఆధునిక పరికరాలను త్వరలో అందజేయ నున్నామని, లబ్ధిదారులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బీసీల రక్షణ కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురానుందని కూడా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఉమ్మడి కర్నూలు జిల్లా రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయ్‌కుమార్ గారు, రాజన్న సాధికార కమిటీ నియోజకవర్గ కన్వీనర్ ఎం. శ్రీనివాసులు, ఎం. బాలు, ఒలింపిక్ గోవింద్, ఉత్తమ్ నాగరాజు, రాయల్ కృష్ణ, ఎల్లప్ప, ఫ్యాషన్ శీను, హర్ష వీరేష్, పుల్లయ్య, చిన్న ఈరన్న, కల్లుకుంట నాగరాజు, రామన్న తదితరులు పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి పెద్దపీట శాప్ 88వ బోర్డు సమావేశంలో కీలక నిర్ణయాలు

శాప్ చైర్మన్ రవి నాయుడు

ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి.

(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి, క్రీడాకారుల సంక్షేమమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) కీలక అడుగులు వేస్తోంది. గురువారం విజయవాడలోని శాప్ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ అనిమిని రవి నాయుడు అధ్యక్షతన 88వ శాప్ బోర్డు సమావేశం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాల కల్పన, అకాడమీల బలోపేతంపై బోర్డు సభ్యులు సుదీర్ఘంగా చర్చించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు.

సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు.

ప్రతిభావంతుల గుర్తింపు:

రాష్ట్రవ్యాప్తంగా పారదర్శకంగా సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించనున్నారు. వీరికి రాష్ట్రంలోని ప్రముఖ క్రీడా అకాడమీలలో ప్రవేశం కల్పించి, మెరుగైన శిక్షణ అందించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది.

సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లు:

రానున్న మే నెలలో విద్యార్థుల కోసం వార్షిక సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లను పెద్ద ఎత్తున నిర్వహించాలని నిర్ణయించారు.

నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ యాక్ట్--2025:

క్రీడా రంగంలో జవాబుదారీతనం, పారదర్శకత పెంచే లక్ష్యంతో 'నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ యాక్ట్--2025'ను అమలు చేసేందుకు బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ఏషియన్ గేమ్స్ క్రీడాకారులకు

ప్రోత్సాహం:

2026లో జరగనున్న ఏషియన్ గేమ్స్‌కు ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన క్రీడాకారులకు ప్రాక్టీస్ మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ముందస్తు ఆర్థిక సహాయం అందించాలని బోర్డు చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తో పాటు ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు. అలాగే శాప్ మేనేజింగ్ డైరెక్టర్ (వీణ) శ్ భరణి, xఖీ, బోర్డు సభ్యులు, శాప్ పరిపాలన అధికారి రమావత్ రమణ నాయక్ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొని క్రీడా పాలసీలపై తమ సూచనలను అందించారు.

ఈ సందర్భంగా చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ..

ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌ను క్రీడల హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తామని, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

మాతాశిశు మరణాల తగ్గింపు, సురక్షిత ప్రసవాలే లక్ష్యం

గజ్జెహల్లి పి హెచ్ సి లో ఘనంగా 'ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్'

హోళగుంద, ఏప్రిల్ 9,ప్రజా జ్యోతి న్యూస్ – మాతాశిశు మరణాల తగ్గింపు మరియు సురక్షిత ప్రసవాలే లక్ష్యంగా గజ్జెహల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 'ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్'కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వైద్యాధికారి న్యూటన్ తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య రక్షణపై కీలక అవగాహన కల్పించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలకు సమగ్ర యాంటెనాటల్ కేర్ సేవలు అందించి,అధిక రిస్క్ ఉన్న గర్భిణీలను గుర్తించి, వారికి ప్రత్యేక సంరక్షణ కోసం 'రెడ్ స్టిక్కర్లు' కేటాయించడం జరిగిందన్నారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై వైద్య నిపుణులు వివరించారు. ముఖ్యంగా రక్తహీనత నివారణకు ఐరన్, రోగనిరోధక శక్తికి విటమిన్ సి, శిశువు ఎదుగుదలకు కాల్షియం సప్లిమెంట్ల ప్రాముఖ్యతను తల్లులకు అవగాహన కల్పించామన్నారు. ప్రతి నెల 9వ తేదీన నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా

నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామని, తల్లులు అవగాహనతో ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమని వైద్యాధికారి న్యూటన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ రూప శిల్పి, భారతరత్న

ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు పూజ్యులు గౌరవ డాక్టర్ భీమ్ రావ్ అంబేడ్కర్ జయంతి ఏప్రేల్ '14 మరియు జాతీయ సామాజిక సమానత్వ, ఆత్మగౌరవ ఉద్యమ కారుడు పూజ్యులు గౌరవ జ్యోతిరావ్ ఫూళే జయంతి ఏప్రేల్ '11 ను తప్పక పామిడి మండలంలోని గ్రామ పంచాయితీ లల్లో పంచాయితి కార్యదర్శుల సమక్షం ం సహకార భాధ్యత తో పంచాయితి జనరల్ ఫండ్ నిధుల ద్వారా ఆయా రోజులల్లో కార్యక్రమ ఖర్చులు ఆయా గ్రామ పంచాయితి కార్యదర్శులే గ్రామాలల్లో లిజాతీయ సామాజిక సమానత్వ హక్కుల అమలు ప్రధాతల జయంతులను పండుగ లా గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విధ్యార్థుల, వికలాంగుల, దళిత, బహుజనులను ఆహ్వానించి పెద్ధ ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని లిఐక్య మాదిగ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు వంకరాజుకాలువ. వెంకటేసు నాయకత్వంలో మండలంలోని చాలా గ్రామ పంచాయితీలల్లో ఆయా గ్రామాల యువ నాయకుల ద్వారా ఆయా గ్రామ పంచాయితీ కార్యధర్శుల వారికి అర్జీల విన్నపాలు ఇప్పించడం జరిగింది. ప్రకారం ప్రింటెడ్ అర్జీలు ఇప్పించి తీసుకోవడం జరిగింది. అలాగే ఆయా గ్రామాల యువకుల అర్జీలను బలపర్చుచూ లిఐక్య మాదిగ సమాజ్ వ్యవస్థాప అధ్యక్షులు వంకరాజు కాలువ. వెంకటేసు మరియు జూవీ మండల కార్యధర్శి కొడవండ్ల మల్లేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు రహీం గుత్తి మార్కెట్ యార్డు డైరెక్టర్ అల్లేపురం వెంకటేష్ వంకరాజుకాలువ జన్నే రామాంజినేయులు పామిడి నక్కా రామాంజినేయులు జి. కొట్టాల కోయిలదిన్నే శంకర్ గజరాంపల్లి ఎర్రిస్వామి ఎదురూరు జూవీ సీనియర్ నాయకులు ముత్యాలు మహిళా నాయకురాలు తపాల. లక్ష్మీ జిల్లా కార్యధర్శి రాజ్ కుమార్ సంతకాలతో పామిడి వీణూ కార్యలయంలో కూడా విన్నవించడం జరిగింది. ఈ విన్నపాలను ప్రభుత్వ అధికారులు కూడా సామాజిక భాధ్యతగా తప్పక నెరవేర్చాలని వంకరాజుకాలువ వెంకటేసు గారు డిమాండ్ చేస్తున్నారు. పామిడి మండలంలో నూతన ఒరవడికి బహుజన జాతుల్నీ, యువకుల్నీ, మహిళ్నీ,విధ్యార్థు లని లిఐక్య మాదిగ సమాజ్ నాయకత్వం చైతన్యం చేస్తున్నది.

వరుస దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు అరెస్ట్

మైలవరం ఎస్ఐ శ్యామ్ సుందర్ రెడ్డి

ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశామని మైలవరం ఎస్సై శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. గురువారం మైలవరం పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ మైలవరం మండలం లోని సోలార్ పార్క్ నందు,సోలార్ పార్క్ వద్ద ఉన్న జెసిబి లలో డీజిల్ దొంగతనంలో, ఇనుప కడ్డీలు,దోడియం గ్రామంలో వద్దిరాల గ్రామాలలో ఆపి ఉన్న ట్రాక్టర్ల యొక్క బ్యాటరీలను దొంగతనం చేస్తూ, ఫిబ్రవరి నెలలో కర్మల వారి పల్లె గ్రామ సమీపంలో జమ్మలమడుగు తాడిపత్రి రోడ్డులో ఉన్న టీ షాప్ లో అలాగే జమ్మలమడుగు టౌన్ రామిరెడ్డి పల్లె క్రాస్ రోడ్ లో ఉన్న చిల్లర అంగడిలో రాత్రి వేళలో తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురి వ్యక్తుల విషయంపై రాబడిన సమాచారం మేరకు తన సిబ్బంది తోటి మైలవరం మండలం దొడియం గ్రామానికి చెందిన ఎర్రగుడి చెన్నయ్య, ఎర్రగుడి విజయ్, తిట్ల జీవన్ కుమార్ లను గురువారం మైలవరం మండలం మద్దిరెడ్డిపల్లె నుండి దొడియం రోడ్డులో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచామని ఆయన తెలిపారు. సహకరించిన తమ పోలీస్ సిబ్బందిని ఎస్ఐ శ్యాంసుందర్ రెడ్డి అభినందించారు.

పెద్దసీతనపల్లి లో జల ధార -జల హారతి కార్యక్రమం

చింతూరు ఏప్రిల్ 9 ప్రజాజ్యోతి పోలవరం జిల్లా, చింతూరు మండలం, పెద్దసీతనపల్లి గ్రామం లో పంచాయితీ సెక్రటరీ వి క్రిష్ణమణి అధ్యక్షతన,ముఖ్య అతిధిగా స్పెషల్ ఆఫీసర్ జయలక్ష్మి గురువారం హాజరయ్యారు , 100 రోజులు జల ధార – జలహారతి కార్యక్రమం లో భాగంగా మొదటిగా పంచాయతీ సెక్రెటరీ క్రిష్ణమణి మాట్లాడుతూ పెద్ద సీతనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పెద్ద సీతనపల్లి, కొల్తూరు, కన్నయిగూడెం, కొండపల్లి మరియు బొడ్రాయి గూడెం సంబంధించి ఇరిగేషన్ ప్రాజెక్టులు గుర్తించి ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి పంపిస్తామని తెలియజేశారు. జల ధార – జలహారతి కార్యక్రమం లో భాగంగా స్పెషల్ ఆఫీసర్ జయలక్ష్మి మాట్లాడుతూ భూగర్భజలాను ప్రతి ఒక్క వ్యక్తి కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని, నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని ప్రతి ఇంటిలో మన పిల్లలకు కూడా నిరుపయోగంగా అవసరానికి మించి నీటిని వాడడాన్ని నేర్పించాలని తెలియజేస్తూ అలాగే పిల్లలకు జంక్ ఫుడ్, ఐసు లు, ప్లాస్టిక్ లో నిలువ చేసిన పదార్థాలు తినవద్దని ఇవి తినటం వలన పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారు. అలాగే పిల్లలు సెల్ ఫోన్ లు గంటలు గంటలు చూడటం వలన బ్రెయిన్ మందగిస్తుందని, బాల్యవివాహాలు చేసుకోవద్దని బాల్య వివాహం వలన బిడ్డకు తల్లికి ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి కావున బాల్యవివాహాలు నిర్మూలించాలని, మన గ్రామ పంచాయతీ పరిధిలో డ్రాప్స్ పిల్లలు ఎవరు ఉండకూడదని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో శీలం తమ్మయ్య, మడకం లక్ష్మయ్య, శ్యామల వెంకటేశ్వర్లు, మడకం సుబ్బారావు, పీసా గ్రామసభ కార్యదర్శి వంజం పొద్దయ్య, అగ్రికల్చర్ అసిస్టెంట్ నవీన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, శ్యామల వినోద్, శ్యామల జోగారావు, శ్యామల అనిల్, మాజీ సర్పంచ్ మడివి అమ్మాజీ, మూట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కార్యకర్తలకు వెన్నంటి ఉంటా...

గంగుల ఇందిరా .....

చాగలమర్రి ,ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి న్యూస్); నియోజకవర్గం లోని మహిళలకు తాను వెన్నంటి ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కర్నూలు పార్లమెంట్ పరిశీలకులు గంగు ల ప్రభాకర్ రెడ్డి సతీమణి నియోజకవర్గ మహిళా నాయకురాలు గంగుల ఇందిరమ్మ అన్నారు. గురువారం కలుగోట్ల పల్లె గ్రామానికి వచ్చిన సందర్భంగా మహిళలతో మాట్లాడారు. గ్రామ మహిళలు గంగుల ఇందిరమ్మను ఆహ్వానించి ప్రత్యేక ఆతిథ్యం ఇచ్చారు.

ఘనంగా గొల్లపూడిలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు జన్మదినోత్సవ వేడుకలు...!!





జి.కొండూరు :(ఏప్రిల్ 9,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత గురువారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు మైలవరం నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు, నాయకులు, అభిమానులు, అధికారులు భారీగా తరలివచ్చారు. అభిమాన నేతను స్వయంగా కలసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారీ కేకులను కట్ చేయించారు. ఆయనతో ప్రత్యేకంగా సెల్ఫీలు దిగారు. అందరినీ ఆత్మీయంగా ఆహ్వానించి వారిని పేరుపేరునా పలుకరిస్తూ స్వాగతించారు. మైలవరం నియోజకవర్గంలో పలు చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మూలపాడు గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ నాయకులు గ్రామాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో అన్ని మండలాల నాయకులు, ఆత్మీయులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, టీడీపీ నాయకులు, కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

8వ పోషణ పక్వాడా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు 09(ప్రజా జ్యోతి): పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలోని ఐసీడీఎస్ అంగన్వాడీ కేంద్రంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 8వ పోషణ పక్వాడా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 8వ పోషణ పక్వాడా కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం తల్లి–శిశు పోషణ, చిన్నారుల మెదడు అభివృద్ధికి ప్రారంభ దశలో ప్రేరణ, ఆట ఆధారిత విద్య ప్రాముఖ్యత, అలాగే తల్లిదండ్రులు మరియు సమాజం పాత్రపై అవగాహన కల్పించడం అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్, అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్ కమిషనర్, నాయకులు పాల్గొన్నారు.

బనగానపల్లె పట్టణ పోలీస్ స్టేషన్ లో వైఎస్ఆర్సిపి నాయకుల వారి మహిళల మీద అసభ్యంగా మాట్లాడిన ఏబీఎన్ రాధాకృష్ణపై ఫిర్యాదు చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి

బనగానపల్లె ఎప్రిల్ =9 ప్రజాజ్యోతి ప్రతినిది యస్.భాస్కర్ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మావిగన్ రాజధానిపై ప్రజలు మొగ్గుచూపడంతో. పక్కదారి పట్టించేందుకే వైఎస్ఆర్సిపి నాయకుల మహిళలపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ రాధాకృష్ణ.. రెండు లక్షల కోట్ల రూపాయలతో అమరావతి రాజధాని నిర్మాణం సాగేనా కేవలం కూటమి నాయకుల జేబులు నింపడానికి మాత్రమే రాజధాని అమరావతి....మచిలీపట్నం గుంటూరు విజయవాడ మధ్య రాజధాని నిర్మాణం చేపడితే అన్ని వర్గాలకు న్యాయం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఐదు కోట్ల ప్రజల మేలుకొరకు స్పష్టమైన నిర్ణయంతో ఉన్నాం. ఏబీఎన్ ఛానల్ లో ప్రసారమయ్యే వీకెండ్ కామెంట్ బై ఆర్కే కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకుల మహిళలపై అసభ్యంగా మాట్లాడిన రాధాకృష్ణ వైఎస్ఆర్సిపి నాయకుల వారి కుటుంబ మహిళలు తలుచుకుంటే నీ అడ్రస్ గల్లంతు రాధాకృష్ణ అన్నారు నీ బతుకు ఒక కిరసనాయిల్ అమ్ముకొన్న బతుకు నిది న్యూస్ పేపర్ అమ్ముకొనే నీవు న్యూస్ పేపర్ కి అధిపతి ఎలా అయ్యావు.ఒక్కసారి గుర్తు తెచ్చుకోమంన్నారు ఎంతమందిని ముంచి నువ్వు కోట్లాది రూపాయలు సంపాదించావు రాధాకృష్ణ.....చంద్రబాబు మెప్పుకోసం నందమూరి తారకరామారావు మీద కూడా నీచాతి నీచమైన రాతలు రాసిన సంస్కృతి నీది అని మండిపడ్డారు నీ పాపం పండే రోజులు దగ్గరపడ్డాయి రాధాకృష్ణ.అని ఎచ్చరించ్చారు ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు అబిమానులు పాల్గోన్నారు

నిరుద్యోగులకు వరం పోలవరంలో భారీ జాబ్ మేళా1315 మందికి ఉపాధి అవకాశాలు

(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) పోలవరం నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా భారీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి) ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న ఈ మేళాకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం బర్రింకలపాడులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. 16కి పైగా ప్రముఖ కంపెనీల భాగస్వామ్యం ఈ జాబ్ మేళాలో దేశవ్యాప్తంగా పేరుగాంచిన సుమారు 16 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. సుమారు 1315 మందికి పైగా యువతీ యువకులకు ఈ వేదిక ద్వారా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

అర్హతలు మరియు వయస్సు

విద్యార్హత:

10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ (ఐటిఐ), ఫార్మసీ, డిగ్రీ, పీజీ మరియు బీటెక్ (బీటెక్) ఉత్తీర్ణులైన వారు అర్హులు.వయోపరిమితి – 18 నుండి 35 ఏళ్ల మధ్య ఉన్న అభ్యర్థులు పాల్గొనవచ్చు.

వేదిక మరియు సమయం:

తేదీ: ఈ నెల 17వ తేదీ శుక్రవారం

వేదిక: ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం, బర్రింకలపాడు గ్రామం, జీలుగుమిల్లి మండలం.

అభ్యర్థులకు ఎమ్మెల్యే పిలుపు:

నియోజకవర్గంలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బాలరాజు కోరారు. మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట బయోడేటా మరియు విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్లేస్మెంట్ అధికారి కె. ప్రవీణ్, కూటమి నాయకులు దుగ్గిన శ్రీనివాస్, తమ్మన సాంబశివ రావు, కక్కిరాల శ్రీను మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మరింత సమాచారం కోసం సంప్రదించండి:

అభ్యర్థులు సందేహాల నివృత్తి కోసం ఈ క్రింది నంబర్లను సంప్రదించవచ్చు:

ఫోన్: 9652503799, 9666322032 కమాండ్ కంట్రోల్ నంబర్లు: 9988853335, 8712655686, 8790118349, 8790117279

రిటైర్డ్ ఎస్సై ఐజా చంద్రశేఖర్ సంవత్సరికం ఘనంగా నిర్వహణ..!!!

మైలవరం మండలం వద్దిరాల గ్రామ పరిధిలోని కుటుంబ సభ్యుల సమక్షంలో రిటైర్డ్ ఎస్సై ఐజా చంద్రశేఖర్ సంవత్సరిక కార్యక్రమం భక్తి శ్రద్ధలతో అయన సమాధి వద్ద సమేతంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు క్రొవత్తులు, పూలదండలు వేసి ఆయనను గ్రామ ప్రజలు,గ్రామస్తులు, ప్రతి సంవత్సరం,, క్రిస్మస్ కు మరియు, గుడ్ ఫ్రైడే కి వడ్డీరారల సి ఎస్ హెచ్ కి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ, వద్దిరాల సంఘం పెద్దలు సంఘ ప్రజలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి ఐజా మరియమ్మ పాల్గొన్నారు. అలాగే కుమారులు ఐజా అజయ్ కుమార్, ఐజా కార్తికేయ, ఐజా బ్యూలా రాణి, మనుమరాలు బ్లెస్సి, తమ్ముని కొడుకులు ఐజా సంపత్ కుమార్, ఐజా నవీన్ కుమార్, అయితే జేమ్స్ , ఐజ జెరూస ఐజ ప్రవీణ్ కుమార్ తదితరులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఐజా చంద్రశేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమం అనంతరం అన్నదానం కూడా నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

గరిమెళ్ళ గోపాలరావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే వసంత పుట్టినరోజు వేడుకలు..!!

జి.కొండూరు :(ఏప్రిల్ 9,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు): మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కవులూరు గ్రామానికి చెందిన గరిమెళ్ళ గోపాలరావు అలాగే నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గరిమెళ్ళ గోపాలరావు మాట్లాడుతూ... మనసున్న వ్యక్తి... ప్రజా అధారణ కలిగిన నాయకులు ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ అన్నారు. నియోజవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ... నియోజవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే నాయకుడు ఎమ్మెల్యే వసంత అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ కార్యక్రమాలను తూచు తప్పకుండా నాయకులతో, కార్యకర్తలతో కలిసి ముందుకు పోతూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కృషి చేసిన వ్యక్తి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. మనం....జనం అనే నినాదంతో మైలవరం నియోజవర్గ ప్రజలకు దగ్గరైన వ్యక్తి ఎమ్మెల్యే వసంత అన్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకులు కొంత మందే ఉంటారని అలాంటి వారిలో వసంత ఒక్కరన్నారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడు ఎమ్మెల్యే వసంత అన్నారు. ఈ సందర్భంగానే జి.కొండూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, మిఠాయిలను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే వసంత మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, అలాగే ఆయన నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారని గరిమెళ్ళ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఎం.ఆంజనేయులు,ధనేకుల పుల్లారావు, మానుకొండ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు భరోసా

: ఎమ్మెల్యే పితాని

65 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

రూ. 30,10,316 లబ్ధిదారులకు అందజేత

పోడూరు, ఏప్రిల్- 9 (ప్రజాజ్యోతి) : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఆర్థిక భరోసాను కల్పిస్తుందని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పోడూరు మండలం కొమ్ముచిక్కల పార్టీ కార్యాలయంలో గురువారం 65 మందికి ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆచంట నియోజకవర్గంలో పేద వర్గాలకు సంబంధించి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన 65 మంది బాధితులకు రూ. 30,10,316 నగదు విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కొమ్ముచిక్కాల కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అనారోగ్యం ప్రమాదాలు సంభవిస్తే ఆర్థికంగా కుటుంబాలు అతలాకుతలమవుతాయని అన్నారు. వైద్యం చేయించుకోవడానికి పేదల ఇబ్బందులు అనేకం అన్నారు. ఆర్థిక ఇబ్బందిని తొలగించి సాయంగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్యానికి ఎంతో ఉపకరిస్తుంది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలో ఉన్నా పేదలకు ముఖ్యమంత్రి సహాయని ద్వారా కోట్లాది రూపాయలు అందజేస్తున్నారు అన్నారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకుడు రుద్రరాజు వెంకటరామరాజు, మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, కవిటం సొసైటీ అధ్యక్షుడు, ఎక్స్ ఆఫీస్ నెంబర్, ఊడిగ శ్రీనివాసరావు, సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుడిమెట్ల నరేందర్రెడ్డి చింతపల్లి నాగశ్రీను, పెనుమాక వెంకటేశ్వరరావు, టిడిపి, జనసేన, బిజెపి కూటమి మండల, గ్రామ అధ్యక్షులు,ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసును రెండు గంటల్లోనే చేదించిన కాకినాడ టూ టౌన్ పోలీసులు బాధితురాలు సురక్షితం

కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి) కాకినాడ జిల్లా ఎస్పి జి. బిందు మాధవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఒక మిస్సింగ్ కేసును కాకినాడ టూ టౌన్ పోలీసులు కేవలం రెండు గంటల వ్యవధిలోనే చేదించారు. పోలీసుల తెలిపిన వివరాలను పరిశీలిస్తే కాకినాడ శారదా దేవి గుడి సమీపంలోని కనకమహాలక్ష్మి గుడి వీధికి చెందిన ర్యాలీ విజయదుర్గ వయసు 27, కుటుంబ కలహాల కారణంగా బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లిపోయారని కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో గురువారం ఆమె భర్త రామ్ కిషోర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయక. సాంకేతిక పరిజ్ఞానంతో వేగవంతమైన గుర్తింపు ఫిర్యాదు అందిన వెంటనే స్పందించిన టూ టౌన్ సీఐ .వీ. అప్పల నాయుడు, ఎస్పి సూచనలు మేరకు ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దించారు. సాంకేతిక పరిజ్ఞానం మరియు సిబ్బంది సమన్వయశీతో బాధితురాలు ఎక్కడ ఉన్నారో కేవలం రెండు గంటల్లోనే గుర్తించి, ఆమెను సురక్షితంగా రక్షించి కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీ టూ టౌన్ పోలీసులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కేసులో చురుగ్గా వ్యవహరించిన సీఐ అప్పలనాయుడు, మరియు సిబ్బందిని కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఏఎస్పి పాటిల్ దేవరాజ్ మనీష్, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

అంబేద్కర్ జయంతి వేడుకలను , శాంతియుతంగా, సామాజిక బాధ్యతతో నిర్వహించేందుకు పిఠాపురం సీఐ . జి శ్రీనివాస్ ప్రజలకు అవగాహనా సదస్సు కార్యక్రమం ఏర్పాటు.

కాకినాడలో జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి. గొల్లప్రోలు ఏప్రిల్ 14 వ జరిగే డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రశాంతంగా, సురక్షితంగా , నిర్వహించాలని పిఠాపురం సిఐ . జి. శ్రీనివాస్. తెలిపారు. గొల్లప్రోలు ఎస్సీ కాలనీ లో గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజలకు అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా జి. శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాల వద్ద, బైక్ ర్యాలీలు, సభలు ప్రశాంతంగా నిర్వహించాలని ప్రజలకు తెలియజేశారు. అలాగే అంబేద్కర్ జయంతి నేపథ్యంలో సోషల్ మీడియా లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, తప్పుడు ప్రచారాలు, చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని , సైబర్ విభాగం నిరంతరం పర్యవేస్తుందని పిఠాపురం సిఐ . జి శ్రీనివాస్ హెచ్చరించారు. అలాగే అంబేద్కర్ జయంతి నాడు బైక్ ర్యాలీలు, ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా , గొడవలు జరగకుండా శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను రాజ్యాంగం విలువలను గౌరవిస్తూ న్యాయం- స్వేచ్ఛ- సమానత్వంబిసోదర భావంతో విలువలతో వేడుకలు జరుపుకోవాలని.పిఠాపురం సీఐ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్సై నౌడ్ రామకృష్ణ. అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్ , గొల్లప్రోలు ఎస్సై అ. రామకృష్ణ ,అమ్మి రాజు ప్రజలు పాల్గొన్నారు.

ఫాదర్ జయంతి కి కుందుర్పి కి తరలిన ఐపార్సపల్లి గ్రామస్తులు

కంబదూరు, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు మండల పరిధిలోని కే ఐ పార్సపల్లి గ్రామానికి చెందిన ప్రజలు కుందుర్పి మండల కేంద్రంలోని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆలయం నందు గురువారం జరిగిన 106 వ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుక లకు , కంబదూరు మండలం లోని ఐపార్సపల్లి గ్రామం నుండి ఆ సంస్థ లబ్ధిదారులు కుందుర్పి కి వెళ్ళి విగ్రహానికి పూలమాల వేసి , ఘన నివాళి అర్పించారు. ఆర్డిటి టీచర్ గోవిందు పెద్ద అక్కులప్ప నాయక్. మహాలింగ,బద్రి ,శ్రీనివాసులు, బాబు, గురుమూర్తి, నరసింహమూర్తి, పాతన్న మహిళలు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

జాంగుడ. కమలాపురం గ్రామాలకు 60. లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేపడుతున్న రహదారి పనులు నిలిపివేయడంపై కూటమి నాయకులు ఆగ్రహం.

అనంతగిరి మండలం. మార్చి ఏప్రిల్ 9. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామ రాజు జిల్లా అనంతగిరి మండలం. ఎగువ శోభ పంచాయతీ. కమలా పురం. జాంగూడ గ్రామాల కు రహదారి నిర్మాణం నిమిత్తం ప్రభుత్వం 60. లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయగా ఇటీ వల కాలంలో అరకు నియోజకవర్గం తెలుగుదే శం పార్టీ ఇంచార్జ్ దొన్ను దొర శంకుస్థాపన కార్య క్రమం చేపట్టారు. శంకు స్థాపన అనంతరం పనులు ప్రారంభించారు పనులు ప్రారంభించిన రెండు రోజు లకే రహదారి నిర్మాణపు పనులు నిలిపివేయాలని కొందరు స్వార్థ రాజకీయ నాయకులు అధికారులకు. కాంట్రాక్టర్కు హుకుం జారీ చేసినట్లు సమాచారం. అప్పటినుండి పనులు జరగకపోవడంతో సమాచారం తెలుసుకున్న కూటమి నాయకులు అభివృద్ధి పనులనుఅడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అనంతగిరి మండల ఇంజనీరింగ్ అధికారికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు ఫోన్ చేసి ఏ కారణం వల్ల రహదారి నిర్మాణ పనులు నిలిపివేశారని కోరగా అధికారి నుండి సరైన సమాధానం లేదు తక్షణమే పనులు ప్రారంభించాలని అభివృద్ధి పనులను అడ్డుకోవడం మంచిది కాదని అధికారికి తెలపగా శు క్రవారం రోజు నుండి పనులు ప్రారంభిస్తామని అధికారి తెలిపినట్లు అధ్యక్షుడు సుబ్బారావు స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం. అభివృద్ధి కోరుతూ గిరిజన గ్రామాలకు కోట్లాది రూపాయలు నిధులు కేటాయిస్తూ రహదారుల నిర్మాణ పనులు చేపడుతుంటే అభివృద్ధి పనులనుఅడ్డుకోవడం స్థానిక నాయకులకు తగదని ఇటువంటి ఆలోచనలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని ఒకవేళ అలా కాకపోతే చాలా దూరం వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని ఇటువంటి నీచమైన పనులు ఎవరు చేస్తున్నారో. ఎందుకు చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని సుబ్బారావు గుర్తు చేశారు ఇంజనీరింగ్ అధికారులు వారి.వారి ఉద్యోగాలు సక్రమంగా నిర్వహించకపోతే కఠినమైన చర్యలకు గురికావాల్సి వస్తుందని తెలిపారు

డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల నేపథ్యంలో అవగాహన సమావేశం.

కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి) రాబోయే డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని గురువారం కాకినాడ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో అంబేద్కర్ విగ్రహాల వద్ద కమిటీ సభ్యులు, గ్రామస్తులతో పోలీసులు సమావేశాలు, నిర్వహించి వేడుకల నిర్వహణలో పాటించాల్సిన నియమాలు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నిర్వహణపై మార్గదర్శకాలు ఇచ్చారు. వేడుకల సందర్భంగా శాంతిభద్రతలు కాపాడాలని, ఎటువంటి అనుమానస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అలాగే అనుమతులు తీసుకొని , నిబంధన ల ప్రకారం మాత్రమే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే అంబేద్కర్ జయంతి వేడుకలను శాంతియుతంగా సామాజిక బాధ్యతతో నిర్వహించేందుకు పోలీసులు సహకరిస్తారని తెలిపారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణకై జరుగు పాదయాత్ర జయప్రదం చేయండి

సిపిఐ మైదుకూరు నియోజకవర్గం కార్యదర్శి షేక్ షావలి

బ్రహ్మంగారిమఠం - ప్రజా జ్యోతి ఏప్రిల్ 9 బ్రహ్మంగారిమఠంలో సిపిఐ మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షణకై జరుగు పాదయాత్ర పోస్టర్లు సిపిఐ ఆధ్వర్యంలో విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా షావలి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 10 వ తేది నుండి 12 వ తేదీ వరకు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు జరుగుతున్న పాదయాత్ర జయప్రదం చేయాలని కోరారు. 12వ తేదీ ముగింపు బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శులు పల్లా వెంకటరెడ్డి అన్ని రాజా తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు ఈ పాదయాత్రలో సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే.రామకృష్ణ గారు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య గారూ తో పాటు రాష్ట్ర ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారు. పెద్ద ఎత్తున ప్రజల పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్, బాలసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

ఏబీఎన్ రాధాకృష్ణపై చట్టపరమైన చర్యలు తీసికోవాలి

-పిఠాపురం ఇంచార్జి వంగా గీత

పిఠాపురం సీఐకు వినతిపత్రం ఇచ్చిన -వైసీపీ నాయకుల భార్యలపై చేసిన వ్యాఖ్యలపై గీత మండిపాటు.

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి) ప్రతినిధి .బోర శివారెడ్డి. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం వైసిపి నాయకుల భార్యల పట్ల ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అధినేత వేమూరి రాధాకృష్ణ సభ్య సమాజం తలదించుకునేలా అసభ్యకర వ్యాఖ్యలు చేయడం తగదని పిఠాపురం నియోజకవర్గ వైసిపి ఇంచార్జి వంగాగీత అన్నారు.వైసిపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం పార్టీ శ్రేణులతో కలిసి పిఠాపురం సీఐ ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల భార్యలపై ఏబీఎన్ రాధాకృష్ణ తన ఛానెల్లో తొలి పలుకు కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఇటువంటి వ్యాఖ్యలు బాధ్యతాయుతమైన జర్నలిజంలో ఉన్న ఎవరూ ఈ తరహా వ్యాఖ్యలు చేయలేదని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మావిగన్ పై ప్రజలలో విస్తృత ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా ఈ తరహా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు.మా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఎటువంటి పోరాటానికైనా తామంతా సిద్ధంగా ఉంటామని అన్నరు గీత మాట్లాడుతూ.స్త్రీ జాతి నీ దుర్బుద్ధి తో అవమానించి, తప్పుడు వార్తలు ప్రచారం చేసిన ఏ. బి. న్ రాధాక్రిష్ణ మహిళకు క్షమాపణ చెప్పాలీ..ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గార్ని, మరియు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకొని అసూయ తో, ద్వేషం తో, జగన్ వెంటే జనం ఉన్నారనీ క్రోధంతో ఏ.బి.న్.ఆంధ్రజ్యోతి టెలివిజన్ ఛానల్లో ను ప్రచారమైన వీకెండ్ కామెంట్ బై ఆర్.కె కార్యక్రమంలో అత్యంత అవమానకర, అసత్య, దూషణాత్మకంగా చేసిన వ్యాఖ్యలకు సంభందించిన వీడియోలు యూట్యూబ్ ఫేసుబుక్ వంటి సామజిక మాధ్యమాలలో చూడడం ద్వారా మాకు తెలిసింది.ఈ కార్యక్రమం రూపొందించిన ఏ.బి.న్ ఆంధ్రజ్యోతి వేమూరి రాధాకృష్ణ మరియు సంబంధిత యాంకర్, దానికి అనుమతి ఇచ్చిన ఎడిటర్, మేనేజ్మెంట్ అందరి పై ఫ్ ఐ. ఆర్.నమోదు చేసి సమగ్ర విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటాం.. భూమా విఖ్యాత్.....

కుటుంబ సభ్యులను పరామర్శించిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి..

చాగలమర్రి , ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి న్యూస్) ; మృతిచెందిన టిడిపి కార్యకర్తల కుటుంబాలకు భూమా కుటుంబం అండగా ఉంటుందని ఆళ్లగడ్డ నియోజకవర్గం టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు. గురువారం చాగలమర్రి మండల కేంద్రంలోని టిడిపి నాయకుడు దూదేకుల ఉసేని (70) వడదెబ్బతో మృతి చెందడం తో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే నీలంపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సత్యనారాయణ గత కొద్ది రోజులు క్రితం అనారోగ్యం తో మృతి చెందడంతో తాను అందుబాటులో లేనని తెలిపారు. ఆ కుటుంబాలకు తాము వెన్నంటి ఉంటామని భరోసా ఇచ్చారు. ఈయన వెంట పలువురు టిడిపి నాయకులు తో పాటు హుస్సేన్ వలి, అన్సర్ భాష, నరసింహారెడ్డి, మౌలాలి, తదితర కార్యకర్తలు ఉన్నారు.

ఎనుముల దొడ్డి గ్రామంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106 వ జయంతి వేడుకలు...

ఏటీఎల్ సురేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా జయంతి సంబరాలు...

కుందుర్పి రిపోర్టర్ హేమంత్ ఏప్రిల్ 9వ తేదీ(ప్రజా జ్యోతి) కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలోని కుందుర్పి మండలంలో ని ఎనుముల దొడ్డి గ్రామంలోని ఈరోజు ఆర్డిటి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి వేడుకలను కుందుర్పి ఏటీఎల్ సురేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఫాదర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఏటీఎల్ మాట్లాడుతూ ఆర్డిటి యొక్క ఎఫ్సీఏఆర్ రెన్యువల్ కావడంతో మనకు ఆర్డిటి సమస్త గతం మాదిరిగా అన్ని సేవలు యధావిదంగా కొనసాగుతాయని, ఆర్డిటి వైద్య సేవలు, గృహ నిర్మాణ సేవలు, విద్య సేవలు, మహిళా పొదుపు సంఘాలు , ప్రతి సేవ కార్యక్రమాలు అందించడం జరుగుతుందని, ఎనుము లదొడ్డి గ్రామ కమిటీ సభ్యులకు మహిళలకు ఆర్డిటి సేవలు గురించి వివరించడం జరిగింది అందుకు ప్రతి ఒక్కరు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సి డి సి మెంబర్స్ మరియు మహిళలు, పిల్లలు పెద్దలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఏలేశ్వరం ఎంపీడీవో కార్యాలయంలో జనగణన 2027 పై శిక్షణా తరగతులు

కాకినాడ జిల్లా ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) ఏలేశ్వరం మండలంలో జనగణన-2027 లో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో జనగణనపై శిక్షణా తరగతులు నిర్వహించారు.మండల తహసశీల్దార్,చార్ట్ ఆఫీసర్ కె కుశరాజు, అడిషనల్ చార్ట్ ఆఫీసర్ ఎంపీడీవో ఎం వి రామరాజు వర్మ ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులు ప్రారంభించారు.శిక్షణ చేపట్టే వారిని నాలుగు విభాగాలుగా కేటాయించి, ఒక్కొక్క విభాగానికి మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని తెలిపారు.ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:30 వరకు ఈ శిక్షణ కొనసాగుతుందని అన్నారు.మొదటి విభాగంలో గురువారం 9/4/26 నుండి 11/4/26 మూడు రోజులు జరుగుతున్నాయని,ఒక్కొక్క విభాగానికి మూడు రోజులు చొప్పున చేపట్టడం జరుగుతుందని,దీనిలో ఇళ్ల లెక్కింపు,గృహ గణనపై ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.ఈ ప్రత్యేక శిక్షణా తరగతుల్లో ట్రైనర్లుగా ప్రసాద్ మరియు అప్పారావు వ్యవహరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ నాగ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

దళితుడి ఇంటికి నిప్పు పోలీస్ స్టేషన్లో తలారి నరసింహుడు.

సంద్యాల ఎప్రిల్ = 9 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్ శిరివెళ్ల గ్రామంలో తలారి ఉద్యోగం పేరుతో జీతం తీసుకుంటూ బాధ్యతగా వ్యవహరించాల్సిన వ్యక్తి ఎస్సీ కాలనీలోని ఒక ఇంటికి నిప్పు పెట్టిన సంఘటన గురువారం ఉదయం సంచలనంగా మారింది.మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో గల ఎస్సీ మాదిగ పేటలో బడితల సుధాకర్ అనే వ్యక్తికి చెందిన గుడిసెకు గ్రామానికి చెందిన తలారి నరసింహుడు నిప్పు పెట్టారని కాలనీవాసులు పేర్కొన్నారు. అర్ధరాత్రి సుమారు రెండు గంటల నుండి మాదిగ పేటలో ఉద్రిక్తత భయాందోళన వాతావరణం నెలకొన్నది. సుధాకర్ కు చెందిన గుడిసెలో వృద్ధురాలు అయిన తన తల్లి నివాసం ఉంటున్నట్లు నిప్పు పెట్టిన సమయంలో అమే లేదని తన తల్లి ఊరికి వెళ్ళినట్టు తెలియజేశారు. గుడిసెలోని సామాన్లు దుస్తులు ఇతర వస్తువులు కాళీ బూడిద అయ్యాయని తెలియజేశారు బోయలకుంట్ల గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొనడంతో శిరివెళ్ల పోలీసులు గ్రామానికి చేరుకొని అనుమానితుడైన తలారి నరసింహన్నీ పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు.

వైసీపీ పాలన విధ్వంసం.. కూటమి పాలన సంక్షేమం : మంత్రి నిమ్మల

అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు

వైసిపి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం

కిరాతక, రాక్షస, నిరంకుశ పాలనలో దాడులు అక్రమ అరెస్టులతో విధ్వంసం

పోడూరు, (ప్రజాజ్యోతి), – ఏప్రిల్ –09 : గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాల సమగ్ర ప్రగతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, నాడు వైసిపి పాలన కక్షలు, దాడులు, అక్రమ అరెస్టులతో విధ్వంసం సృష్టిస్తే.. నేడు కూటమి పాలన సంక్షేమం అభివృద్ధికి బాటలు వేస్తోందని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండలం పెనుమదం గ్రామంలో గురువారం రూ.4.49 కోట్ల వ్యయంతో 17 అభివృద్ధి పనులకు ఆయన గ్రామస్తులు, అధికారులు నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. గ్రామంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడంతో పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర మంత్రి రామానాయుడుకు గ్రామస్తులు నాయకులు పుష్పగుచ్చాలు సాలువాలు పూలతో అడుగడుగునా స్వాగతం తెలుపుతూ నీరాజనాలు పలికారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం, పల్లెలు, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి శూన్యం అన్నారు. నాడు టిడిపి ప్రభుత్వం హయంలో నేడు కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారు అన్నారు. గ్రామాల్లో వ్యవసాయం ఆధారమని పాడిపంటలకు సరిపడ సాగునీరు అందించలేని దుస్థితి నెలకొంది అన్నారు. నీటి ఎద్దడి లేని పాలను రైతులు చూస్తున్నారన్నారు. తాను ఎమ్మెల్యేగా మూడు పర్యాయాల్లో పెనుమదం గ్రామంలో సంక్షేమం అభివృద్ధి పథకాలకు రూ:20 కోట్లు అభివృద్ధి చేసిన ఘనత దక్కడం ఆత్మసంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తుంది అన్నారు. వైసిపి ఐదేళ్ల ఫారంలో కిరాతక, నిరంకుశ, రాక్షస పాలనతో ప్రజలను అష్టకష్టాలకు గురిచేసిందన్నారు. ప్రజల అండదండలతో ఆశీర్వాదంతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వ ప్రజలు సుఖశాంతులు సంతోషాలతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి, పెనుమదం ప్రత్యేక అధికారి సయ్యద్ మౌలానా ఫాజిల్, బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి ఉన్నమట్ల కబర్ది, పాలకొల్లు ఏఎంసి వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు, పాలకొల్లు డీసీ చైర్మన్ పెన్మెత్స రామభద్రరాజు, టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాసరావు, పెనుమదం మాజీ సర్పంచి తానేటి బాబురావు, ఎంపీటీసీ సభ్యుడు మానేపల్లి శ్రీధర్, పెనుమదం, జిన్నూరు, వేడంగి సొసైటీల అధ్యక్షులు కడలి ఆంజనేయులు, దేవళ్ళ ప్రసాద్ మేడిశెట్టి బుజ్జ, నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు, దేవస్థానం చైర్మన్ తంగెళ్ల సత్యనారాయణ, నాయకులు పాలవలస తులసిరావు, నూటికుర్తి శ్యాంబాబు, కొల్లు రామారావు, పాల నాగలక్ష్మి, మట్టపర్రు మాజీ సర్పంచ్ దొమ్మేటి శ్రీను నాయకులు కేత హరికృష్ణ, యల్లమెల్లి వెంకట్రావు, జనసేన బిజెపి నాయకులు, అధికారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

భూమి--మీ హక్కు కార్యక్రమం విజయవంతం సీఎం చేతుల మీదుగా పాస్ పుస్తకాల పంపిణీ

బాపట్ల ఏప్రిల్ 9 ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి రైతుల భూములకు శాశ్వత రక్షణ కల్పిస్తూ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన మీ భూమి, మీ హక్కు గ్రామసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ కరతాళధ్వనులతో సీఎం ప్రసంగానికి స్పందించారు. యాజలి గ్రామానికి చెందిన సత్య నారాయణ రాజు రూ.1 కోటి చెక్కును సీఎంకు అందజేయగా, ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ, అమరావతి రాజధానిగా కేంద్ర ఆమోదం పొందిన తర్వాత తొలి సభ బాపట్ల జిల్లాలో జరగడం గర్వకారణమన్నారు. రెవిన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, భూములపై యాజమాన్య హక్కులను శాశ్వతంగా కల్పించే విధంగా పాస్ పుస్తకాలు ఇస్తున్నామన్నారు అభివృద్ధి, సంక్షేమం సమతుల్యంగా అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు సీఎం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, భూములపై రైతులకు హక్కులు కల్పించడంలో సీఎం కృషి అభినందనీయం అన్నారు. అమరావతి రాజధాని బిల్లుకు లోక్‌సభలో అన్ని పార్టీల మద్దతు లభించడం చారిత్రాత్మకమని, ఆమోద ప్రక్రియలో భాగమవడం తనకు గర్వకారణమన్నారు. బాపట్ల జిల్లాలో రైల్వే అభివృద్ధికి రూ.8 వేల కోట్లు, జాతీయ రహదారులకు రూ.6 వేల కోట్లు, భట్టిప్రోలు బౌద్ధ స్తూపం అభివృద్ధికి నిధుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ మాట్లాడుతూ, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ప్రజలు విశేష స్పందన చూపడం సంతోషకరమన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి అర్హమైన భూములను ఐదు వారాల్లో తొలగించి హక్కులు కల్పిస్తామని తెలిపారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ, సీఎం పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముందుకు సాగుతున్నాయని అన్నారు. తుంగభద్ర కాల్వ మరమ్మతులకు రూ.10 కోట్లు, పొన్నూరు రోడ్డుపై హెచ్ఎల్‌పి నిర్మాణానికి రూ.15 కోట్లు, భట్టిప్రోలు--పెసర్లంక కల్వర్టుకు రూ.2 కోట్లు, జువ్వలపాలెం రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీఎంను కోరారు. అదనంగా అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు, జంపని గ్రామంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతు ఉప్పల నాంచారయ్య తన అనుభవాన్ని పంచుకుంటూ, ఎన్నో సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూమికి ఇప్పటివరకు హక్కులు లేకపోయినా, ఇప్పుడు రాజముద్రతో పాస్ పుస్తకం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ జి సాయి ప్రసాద్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీసీఎల్ఏ కార్యదర్శి జయలక్ష్మి, ఐఏఎస్ అధికారి ప్రత్యూమ్న, సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, డీఆర్‌వో జి.గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం నుండి తిరుపతి కి రైలు ప్రయాణం

కింజరాపు రామ్మోహన్ నాయుడు.మరెన్ని సర్వీసులు తీసుకు వాస్తానని హామీ.

ప్రజా జ్యోతి రిపోర్టర్ :–యం నరేష్. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నిరంతర కృషి ఫలితంగా శ్రీకాకుళం నుండి నేరుగా తిరుపతికి మొట్టమొదటిసారిగా రైలు సర్వీసు రెగ్యులర్ గా మంజూరు అయ్యింది దీనికి రైల్వే శాఖ ఉత్తర్వులు జారీ చేస్తూ 17439/40 తిరుపతి నుండి శ్రీకాకుళం రోడ్డు హంసఫర్ ఎక్స్ప్రెస్ ఏప్రిల్ 13 నుండి ప్రారంభించనుంది ఈ రైలు ప్రతి ఆదివారం సాయంత్రం తిరుపతి నుండి ప్రతి సోమవారం మధ్యాహ్నం శ్రీకాకుళం రోడ్ నుండి ప్రయాణిస్తుంది ఇప్పటివరకు శ్రీకాకుళం జిల్లా ప్రజలు భువనేశ్వర్ నుండి ప్రారంభమయ్యే రైలు సర్వీస్లపై ఆధారపడేవారు మరోవైపు విశాఖపట్నం మీదుగా తిరుపతి తిరుమల దర్శనం కోసం ప్రయాణించి రద్దీ ఇబ్బందులు ఎదుర్కొనేవారు అయితే ఈ కొంత సర్వీసులతో భక్తులకు సౌకర్యవంతమైన ప్రయాణం ఎక్కువ బెర్తు లు అందుబాటులోకి వస్తాయని రామ్మోహన్ నాయుడు తెలిపారు ఎంపీగా ఉన్నప్పటి నుండి ఈ లక్ష్యాన్ని పెట్టుకుని రైల్వే మంత్రులు సర్వే బోర్డు డి.ఆర్.ఎం జోనల్ మీటింగ్ లతో నిరంతరం ప్రయత్నాలు చేసినట్టు తెలిపారు నూతన సర్వీసులను ఏప్రిల్ 13న శ్రీకాకుళం రోడ్ స్టేషన్ నుండి ప్రారంభించబోతున్నారు ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు శ్రీకాకుళం జిల్లా ప్రజల తరఫున రామ్మోహన్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు రానున్న రోజుల్లో శ్రీకాకుళం నుండి మరిన్ని నూతన రైలు సర్వీసులు ప్రారంభమయ్యేలా కృషి చేస్తానని జిల్లా రైల్వే ప్రగతిని ముందుకు తీసుకెళ్తానని మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

ఐ.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో బద్వేలు పట్టణం లోని లాడ్జిలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన బద్వేలు అర్బన్ ఎస్.ఐ ఆర్.వి కొండారెడ్డి

బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) కడప జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మైదుకూరు డి.ఎస్పీ జి.రాజేంద్ర ప్రసాద్ గారి పర్యవేక్షణ లో ఐ.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో బద్వేలు అర్బన్ పరిధిలోని లాడ్జీలు మరియు డార్మిటరీలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి, అక్కడ పరిస్థితులను బద్వేలు అర్బన్ ఎస్.ఐ ఆర్.వి కొండారెడ్డి పరిశీలించారు. లాడ్జీల్లోని ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, లాడ్జిలలో, డార్మిటరీ లలో బస చేసిన వ్యక్తుల వివరాలను పరిశీలించి, కొత్త వ్యక్తులు మరియు అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ, వారి వేలిముద్రలను ఫింగర్ ప్రింట్ పరికరాల ద్వారా పరిశీలిస్తూ వారి వివరాలపై ఆరా తీశారు. లాడ్జీలలో బస చేసే వ్యక్తుల నుంచి ఆధార్ కార్డులు, ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ నిర్వహిస్తున్నారా లేదా సీసీటీవీ కెమెరాల నిర్వహణ సరిగా ఉన్నదా లేదా అని ఆరా తీసి,సరైన గుర్తింపు కార్డులు/ఆధారాలు ఉన్నవారికి మాత్రమే రూములను ఇవ్వాలని, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారికి ఎవరికీ రూముల ఇవ్వరాదని,లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. లాడ్జిల్లో బస చేసిన వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే ఆ సమాచారాన్ని పోలీసుల వారికి అందించాలని, డార్మిటరీస్, లాడ్జిల్లో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా లాడ్జీల నిర్వాహకులకు బద్వేలు అర్బన్ ఎస్.ఐ ఆర్.వి కొండారెడ్డి హెచ్చరించారు. ఐ.పి.ఎల్ జరుగుతున్న నేపథ్యంలో క్రికెట్ బెట్టర్లకు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి లాడ్జి నిర్వాహకులు గదులు అద్దెకు ఇవ్వకూడదని, ఇస్తే లాడ్జి నిర్వాహకులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బద్వేలు అర్బన్ ఎస్.ఐ ఆర్.వి కొండారెడ్డి హెచ్చరించారు.

ప్రభుత్వ ఉపాధ్యాయునిపై దాడి

ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు లక్షరూపాయలు డిమాండ్. ఇవ్వలేదని దాడి ఎమ్మార్పీఎస్ ను అడ్డుపెట్టుకుని దందాలు ఎమ్మార్పీఎస్ అని పేరు పెట్టుకొని లక్ష రూపాయలు డిమాండ్ చేశాడు. అంత ఇచ్చుకోలేనని బతిమాలిన వినిపించకుండా పామిడి సామాజిక ఆరోగ్య కేంద్రంలో హాస్పిటల్ లో గురువారం ఉదయం వైద్యం తీసుకుంటున్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగి టీచర్ కృష్ణారావు పై వైద్యుల ఎదుటే తీవ్రంగా దాడి చేశాడు. టీచర్ తెలిపిన వివరాల మేరకు తూర్పుంటి మల్లికార్జున వ్యక్తి తాను నాకు ఫోన్ చేసి నా ప్రోగ్రాం ఉంది లక్ష రూపాయలు ఫోన్ పేచెయ్ పలుమార్లు ఫోను చేసి వేధించేవాడు. డబ్బులు ఇవ్వకుంటే మీ ఉద్యోగం తీసి నేను రోడ్డు మీదకి ఈడుస్తాను. పలుమార్లు బ్లాక్మెయిల్ చేసుకుంటూ వచ్చేవాడు, ఈరోజు ఉదయం పామిడి గవర్నమెంట్ హాస్పిటల్ లో ఆరోగ్యం బాగాలేక చూపించుకోవడానికి వైద్యం కోసం డాక్టర్ దగ్గరికి వెళితే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేష్ చికిత్స ఉండగా రేయ్ నా కొడకా నా ప్రోగ్రాముకు డబ్బులు ఇవ్వవా? నిన్ను ఇక్కడే చంపి వేస్తాను, పత్రికలో చెప్పులోని ఈ విధంగా మాట్లాడుతూ దుర్భాషలాడు ఆడుతూ నా మీద దాడి చేశాడు డాక్టర్ మహేష్ దగ్గర తీవ్రంగా కొట్టాడు, నాకు ఆయన దగ్గర నుండి ప్రాణహాని ఉందని పోలీసులకు దగ్గర ఫిర్యాదు చేశానని తెలిపారు.

ఆరోగ్య రాజంపేటే మా లక్ష్యం - ప్రతి నెల ఉచిత వైద్య శిబిరం

ఈనెల 16వ తేదీన మెగా నేత్ర ఉచిత వైద్య శిబిరం

తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేటఏప్రిల్ 09 ప్రజా జ్యోతి ఆరోగ్య రాజంపేటే లక్ష్యంగా ప్రతి ఒక్కరికి వైద్యం అందించే లక్ష్యంతో ఇకనుంచి ప్రతి నెల ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు పేర్కొన్నారు. గురువారం నాడు స్థానిక నియోజకవర్గ కార్యాలయం నందు విలేకరుల సమావేశాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్య సేవలో అందించేందుకు " రేడియంట్ వరల్డ్ ఫౌండేషన్" సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 16 వ తేదిన ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోపరుచుకోవాలని,ప్రజలకు రవాణా సౌకర్యాలు కూడా కల్పిస్తామన్నారు. అంతేకాకుండా వైద్య శిబిరం భోజన ఏర్పాట్లు కూడా చేస్తున్నామన్నారు. ఆయన మాట్లాడుతూ యువత ద్వారా అనేక సాఫ్ట్వేర్ కంపెనీల సహకారంతో రాజంపేటలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక జాబ్ మేళాలను ప్రతినెల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్,తెలుగు యువత రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి రేవూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనలో బాపట్ల పోలీసులకు సీఎం ప్రశంసలు

మహిళల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా ఎస్పీ సేవలు అభినందనీయం

బాపట్ల ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, గంజాయి కట్టడి, మహిళలపై జరిగే నేరాల అరికట్టడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మీ భూమి. మీ హక్కు కార్యక్రమంలో భాగంగా గురువారం భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ప్రజావేదికపై ప్రసంగిస్తూ జిల్లా పోలీస్ వ్యవస్థ పనితీరును కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ని ప్రత్యేకంగా అభినందించారు. గంజాయి నియంత్రణలో భాగంగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని, గంజాయి సేవించి మహిళలపై వేధింపులకు పాల్పడే వారిపై తీవ్రంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో గంజాయికి స్థానం ఉండదని స్పష్టం చేశారు. అలాగే మహిళల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించి సమర్థవంతంగా పనిచేస్తోందని కొనియాడారు. ప్రజలకు భద్రత కల్పిస్తూ సేవలందిస్తున్న జిల్లా ఎస్పీ నాయకత్వాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

ఏబీఎన్ రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన: ఎమ్మెల్యే .ఎమ్మెల్సీ

గోపవరం ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి న్యూస్) వైయస్ఆర్ సీపీ నేతల సతీమణులు ను , అలాగే వారి కుటుంబాలపై ఆరోపణలు చేసిన ఆంధ్రజ్యోతి వ్యాఖ్యలు పరాకాష్టకు చేరాయి. నేతల వ్యక్తిగత జీవితాలను దూషిస్తూ రాసిన రాతలను తీవ్రంగా ఖండిస్తున్నాం. రాధాకృష్ణ తన జుగుప్సాకరమైన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోనీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. ఏబీఎన్ రాధాకృష్ణ క్షమాపణ చెప్పకుంటే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు నీకు తగిన రీతిలో బుద్ధి చెబుతారు. అని ఇలాంటి వికృతమైన రాతలు రాసే రాధాకృష్ణను మహిళా మణులు సరైన గుణపాఠం చెబుతారని ఇకనుండి మహిళల గౌరవాన్ని కాపాడటంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి అని. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధ వైయస్ఆర్ సీపీ నాయకులు బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఏబీఎన్ రాధాకృష్ణ పై కేసు నమోదు చేయాలని ఫిర్యాధు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెద్ద పోలీరెడ్డి మాజీ వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి. గురు మోహన్. లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు .

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,